RNI TELTEL/2024/89620


నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




పచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 260, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 25 - డిసెంబర్ - 2025 , వెల రూ.5/-

# సర్పంచ్‌లకు నేరుగా ప్రత్యేక అభివృద్ధి నిధులు ఇస్తాం

- ★కొత్త సర్పంచ్‌లకు తీపి కబురు.. గ్రామాలకు ప్రత్యేకంగా రూ.10లక్షలు
- ★పెద్ద గ్రామాలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు ప్రకటన
- ★అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని హామీ
- ★పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి



కొడంగల్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లకు తీపి కబురు చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం ఇకపై సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ప్రకటించారు. పెద్ద గ్రామాలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు చొప్పున ప్రత్యేక అభివృద్ధి నిధిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నిధులు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల జోక్యం లేకుండా నేరుగా గ్రామ పంచాయతీలకు అందుతాయని సీఎం స్పష్టం చేశారు. దీని ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు జారీ మిగతా.. 2లో



## సంక్రాంతికి పల్లె సీమల్లో అన్న క్యాంటీన్లు

- ●7.20 కోట్ల మందికిపైగా పేదలకు ఆహారం
- ●3.16 కోట్ల మంది మధ్యాహ్న భోజనం
- ●గ్రామీణ ప్రాంతాలైన నియోజకవర్గ, మండల కేంద్రాల్లో 70 క్యాంటీన్లు ఒకేసారి ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు
- ●జనవరి 13-15 మధ్య క్యాంటీన్లు ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది

## 'బాహుబలి' రాకెట్ ప్రయోగం విజయవంతంపై ఇస్రోకు ఏపీ గవర్నర్, సీఎం అభినందనలు

శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఎల్వీఎం3-ఎం6 మిషన్ ఘన విజయం



కక్ష్యలోకి చేరిన అత్యంత భారీ ఉపగ్రహంగా బ్లూబర్డ్ బ్లాక్-2 రికార్డు

భారత వాణిజ్య అంతరిక్ష సామర్థ్యానికి అంతర్జాతీయ గుర్తింపు

## వృద్ధురాలికి ఇచ్చిన మాట కోసం.. ఇప్పటంలో పవన్ పర్యటన



- ●వైకాపా హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లు కూల్చివేశారు
- ●జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతో ఇలా చేశారనే ఆరోపణలున్నాయి
- ●వృద్ధురాలికి రూ.50వేలు, ఆమె మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థిక సాయం

తాడేపల్లి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటంలో పర్యటించారు. వైకాపా హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లు కూల్చివేశారు. జనసేన ఆవిర్భావ మిగతా.. 2లో

## భాజపా విధానాలతో చిరు వ్యాపారులకు దెబ్బ

భాజపా మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాడాలి



వైశ్య వర్గానికి చెందిన వ్యాపారులతో రాహుల్ భేటీ

చర్చల అనంతరం వారి సమస్యలపై రాహుల్ ఎక్స్ వేదికగా పోస్టు

## హెచ్-1బీ వీసాల లాటరీ విధానానికి స్వస్తి.. భారత యువతకు సవాల్




అధిక వేతనం, నైపుణ్యాలకే వీసాల్లో ప్రాధాన్యం అంటున్న ట్రంప్ సర్కార్

2026 ఫిబ్రవరి 27 నుంచి కొత్త నిబంధనల అమలు

భారత యువ ప్రొఫెషనల్స్‌కు కఠిన నిబంధనలు

## ప్రధాని అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పేరును ప్రతిపాదించిన కాంగ్రెస్ ఎంపీ..

- కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గందరగోళంలో ఉంటుందన్న బీజేపీ అధికార ప్రతినిధి
- ఐఎన్‌ఎస్ అంటే 'ఐ నీడ్ కన్ఫ్యూజన్' అంటే బాగుంటుందని వ్యాఖ్య
- రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలలో కాంగ్రెస్ గ్రూపులు ఉన్నాయన్న పూనవాలా



ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉండాలనే చర్చపై బీజేపీ స్పందించింది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గందరగోళంలో ఉంటుందని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనవాలా విమర్శించారు. మిగతా.. 2లో

# నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

ధాన్యం కొనుగోళ్లల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్న సీఎం చంద్రబాబు

- ★ధాన్యం కొనుగోళ్లు సహా వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష
- ★మామిడి రైతులకు ప్రాసెసింగ్ యూనిట్లు సహకరించాలని సూచన
- ★ఉద్దేశపూర్వకంగా నష్టం కలిగించే పల్ప్ యూనిట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం



అమరావతి: ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రైతులకు ప్రయోజనం చేకూరేలా రబీ - ఖరీఫ్ - రబీ పంటలకు సంబంధించిన క్యాలెండర్‌ను రూపొందించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. పంటల హార్వెస్టింగ్, మార్కెటింగ్ ప్రక్రియలు సక్రమంగా జరిగేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో ధాన్యం సేకరణ, వివిధ పంట ఉత్పత్తుల మిగతా.. 2లో



## న్యూ ఇయర్ వేడుకల వేళ.. హద్దులు దాటితే కఠిన చర్యలు హైదరాబాద్ సీపీ సజ్జనార్

- ●న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్న సీపీ
- ●ఈవెంట్‌లకు పోలీస్ అనుమతి, సీసీటీవీ ఏర్పాటు తప్పనిసరి అని వెల్లడి
- ●రాత్రి 10 గంటలకే లౌడ్ స్పీకర్లు, సౌండ్ సిస్టమ్‌లు క్లోజ్ చేయాలని ఆదేశాలు
- ●ఈ నెల 31న రాత్రి 9 గంటల నుంచే డ్రంకెన్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ ఉంటుందన్న సజ్జనార్

## రైతు భరోసా పథకంపై కీలక మార్పులు



ఇకపై నాగలి పట్టి సాగు చేసే రైతులకే రైతు భరోసా నిధులని స్పష్టం చేసిన సీఎం రేవంత్

సాగుకు అనుకూలంగా లేని భూములకు గతంలో ఇచ్చినట్లు రైతు భరోసా ఇవ్వడం సాధ్యం కాదని వెల్లడి

ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకంలో కీలక మార్పులు చేస్తోంది. ఈ పథకం అమలు, మార్గదర్శకాలపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమైన ప్రకటన చేశారు. మిగతా.. 2లో

## 20 ఏళ్ల తర్వాత చేతులు కలిపిన ఠాక్రే సోదరులు

- ➤కలిసి పోటీ చేస్తామని ప్రకటించిన శివసేన (యూబీటీ, ఎంఎన్ఎస్)
- ➤ముంబైకి మరాఠీ మేయర్ వస్తారన్న రాజ్ ఠాక్రే
- ➤ముంబై మాతోనే ఉంటుందన్న ఉద్దవ్ ఠాక్రే




మహారాష్ట్ర: మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రెండు దశాబ్దాల తర్వాత ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే కలుసుకున్నారు. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికల్లో శివసేన (యూబీటీ), ఎంఎన్ఎస్ కలిసి పోటీ చేస్తాయని ఇరువురు అగ్రనేతలు ప్రకటించారు. ముంబైకి మరాఠీ మేయర్ వస్తారని మిగతా.. 2లో




## అధికారుల నిర్లక్ష్యాన్ని సహించం

- ●అన్ని పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలి
- ●"మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం ఎదిగేందుకు 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించాం
- ●మానవ సంపద సృష్టించడం కీలకం
- ●తద్వారా రాష్ట్రానికి పెద్ద ఎత్తున సంపద సమకూరుతుంది.

## సర్పంచ్‌లకు నేరుగా ప్రత్యేక
# అభివృద్ధి నిధులు ఇస్తాం

మొదటి పేజి తరువాయి

అలాగే గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. తన రాజకీయ ప్రయాణంలో కొడంగల్ ప్రజల సహకారాన్ని గుర్తు చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, "2009 నుంచి మీరు నన్ను మీ భుజాలపై మోశారు. మీ నమ్మకమే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది" అని అన్నారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. గ్రామాల్లో వివక్ష లేకుండా పాలన సాగాలని, పార్టీలు-పంతాలు పక్కన పెట్టి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల అభివ ృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సీఎం కోరారు. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివ ృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం ముందుకు సాగుతాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందఠరేగా గ్రామాలే దేశానికి వెన్నెముక అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## రైతు భరోసా పథకంపై
# కీలక మార్పులు

మొదటి పేజి తరువాయి

ఇకపై రైతు భరోసా నిధులను కేవలం సాగు చేసే రైతులకే అందించాలని ఆయన ఆదేశించారు. సాగుకు అనుకూలంగా లేని భూములకు గతంలో ఇచ్చినట్లుగా ఇవ్వడం సాధ్యం కాదని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని ప్రారంభించింది. రైతన్నలకు పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ.4 వేల చొప్పున రెండు సీజన్లకు రూ.8 వేలు మొదట చెల్లించింది. ఆ తర్వాత పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.5 వేలకు పెంచింది. అయితే, ఈ పథకంలో అనర్హులు లబ్ధి పొందుతున్నారని ఆరోపణలు వచ్చాయి. వ్యవసాయం చేయని వారు, బీడు భూములు, కొండలు, గుట్టలు ఉన్న భూములకు కూడా నిధులు పొందినట్లు గుర్తించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బంధు పథకాన్ని రైతు భరోసా పథకంగా మార్పు చేస్తూ, ఎకరాకు పెట్టుబడి సాయం రూ.6 వేలకు పెంచింది. ఈ పథకం ద్వారా అనర్హులు సైతం లబ్ధి పొందుతున్నారని రేవంత్ ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలో అర్హులైన రైతులకే ఈ పథకాన్ని వర్తింపజేయాలని నిర?యానికి వచ్చింది. సాగు చేసే భూములకు మాత్రమే పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించారు.

## వృద్ధురాలికి ఇచ్చిన మాట కోసం..
# ఇప్పటంలో పవన్ పర్యటన

మొదటి పేజి తరువాయి

సభకు భూములు ఇచ్చారనే కక్షతో ఇలా చేశారనే ఆరోపణలున్నాయి. అప్పట్లో పవన్ కల్యాణ్ ఈ గ్రామంలో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో గెలిచాక మళ్లీ రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మ అనే వ ృద్ధురాలు ఆయన్ను కోరింది. ఈ నేపథ్యంలో ఆమెకు ఇచ్చిన మాట మేరకు ఇప్పటం చేరుకున్న పవన్.. నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లారు. ఆయనకు వ ృద్ధురాలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఆమెను పవన్ ఆత్మీయ ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. వ ృద్ధురాలికి రూ.50వేలు, ఆమె మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. నాగేశ్వరమ్మ కుటుంబసభ్యులతో ఆయన మాట్లాడారు. ఆమె మనవడి చదువు కోసం ప్రతి నెలా తన వేతనం నుంచి రూ.5వేలు ఇవ్వాలని పవన్ నిర్ణయించారు. అనంతరం నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పవన్ తమ ఇంటికి రావడం సంతోషంగా ఉందన్నారు. ఇంటికి పెద్ద కుమారుడిలా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారని ఆమె చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారని తెలిపారు.

## నిర్దేశిత గడువులోగా ధాన్యం
# కొనుగోళ్లు పూర్తి చేయాలి

మొదటి పేజి తరువాయి

వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌పై నిన్న ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రబీ- ఖరీఫ్- రబీ సీజన్లలో ఏయే పంటలు వేయాలి, రైతులకు ఏది లాభదాయకం అనే విషయాలపై రైతుల్లో అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. పంట ఉత్పత్తుల నాణ్యతను పెంచడంతో పాటు, కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు తగిన సూచనలు ఇవ్వాలని అన్నారు. కోల్డ్ చైన్ వ్యవస్థతో పాటు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను తరలించేందుకు, వాటి ప్రాసెసింగ్‌పై ద ృష్టి సారించాలని సీఎం సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ మార్కెట్లకు పంట ఉత్పత్తులను తరలించేందుకు వీలుగా రైల్ కార్గో వంటి లాజిస్టిక్స్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అన్నారు. వివిధ జిల్లాల్లో నిర్దేశించిన గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎదురవుతున్న బ్యాంకు గ్యారెంటీ సమస్యలను పరిష్కరించి, రైతులకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు సమీక్ష నుంచే రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కన్వీనర్‌తో ముఖ్యమంత్రి మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో బ్యాంక్ గ్యారెంటీలు ఇవ్వాలని సీఎం బ్యాంకర్లను ఆదేశించారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానం మేరకు తక్షణమే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతుల నుంచి చేసే కొనుగోళ్లలో మిల్లర్లు ఎక్కడా అక్రమాలకు పాల్పడకుండా చూడాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఈ సమీక్షకు మంత్రులు కె. అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వర్చువల్‌గా హాజరయ్యారు.

## 20 ఏళ్ల తర్వాత చేతులు కలిపిన ఠాక్రే సోదరులు

మొదటి పేజి తరువాయి

ముంబైకి మరాఠీ మేయర్ వస్తారని రాజ్ ఠాక్రే పేర్కొనగా, ఏం జరిగినా ముంబై తమతోనే ఉంటుందని ఉద్ధవ్ ఠాక్రే వెల్లడించారు. బ ృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు 28 కార్పొరేషన్లకు జనవరి 15న పోలింగ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే, 32 జిల్లాల కౌన్సిళ్లు, 336 పంచాయతీ సమితులకు ఒకే విడతలో ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నట్లు ప్రకటించాయి. ఇదొక చారిత్రాత్మక ప్రారంభమని శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ అభివరి?ంచారు. బీజేపీ, ఏక్‌నాథ్ షిండే నేత ృత్వంలోని శివసేనతో అసంత ృప్తితో ఉన్న వారు తమతో కలిసి రావొచ్చని ఆహ్వానించారు. 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకున్నారు. కొన్ని నెలల క్రితం తొలిసారి ఈ ఇద్దరు ఒకే వేదికపై కనిపించారు. ఠాక్రే సోదరుల కలయికపై బీజేపీ స్పందించింది. వారి పొత్తు చారిత్రక ఓటమికి నాంది అవుతుందని పేర్కొంది. ఉద్ధవ్ ఠాక్రే కాంగ్రెస్, శరద్ పవార్‌లతో కలిసిన విషయాన్ని ఈ సందఠరేగా బీజేపీ గుర్తు చేసింది. శివసేనతో కలిస్తే రాజ్ ఠాక్రేకు ఓటమి తప్ప మరేమీ ఉండదని అన్నారు.

## ప్రధాని అభ్యర్థిగా ప్రియాంక గాంధీ
# పేరును ప్రతిపాదించిన కాంగ్రెస్ ఎంపీ..

ఐఎన్‌ఎస్ అంటే సాధారణంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అని కానీ ఈ పేరు కంటే 'ఐ నీడ్ కన్ఫ్యూజన్' అనే పేరు ఆ పార్టీకి బాగా సరిపోతుందని ఎద్దేవా చేశారు. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో ముఠా రాజకీయాలు కనిపిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా షెహజాద్ పూనవాలా పలు అంశాలను ఉదహరించారు. రాజస్థాన్‌లో సచిన్ పైలట్, అశోక్ గెహ్లోట్, హిమాచల్ ప్రదేశ్‌లో ప్రతిభా సింగ్, సుఖ్విందర్ సింగ్ సఖు, కర్ణాటకలో డీ.కే. శివకుమార్, సిద్ధరామయ్య ఇలా నేతల మధ్య గ్రూపులు ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పుడు జాతీయ స్థాయిలో రాహుల్ కాంగ్రెస్, ప్రియాంక కాంగ్రెస్ వర్గాలుగా చీలిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రకటనలు రాహుల్ గాంధీపై విశ్వాసం లేనట్లుగా స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. కొన్నిసార్లు శశిథరూర్, రాహుల్ గాంధీ ప్రకటనలతో విభేదిస్తారని, ఇమ్రాన్ మసూద్ ప్రియాంక గాంధీని ప్రధానమంత్రిగా ప్రతిపాదిస్తారని, ఆ తర్వాత వివరణ ఇస్తుంటారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నుంచి బహిష్కరించబడిన మహమ్మద్ మోక్విమ్ కూడా రాహుల్ గాంధీ నాయకత్వ సామర్థ్యాన్ని ప్రశ్నించారని గుర్తు చేశారు. ప్రియాంక గాంధీకి పార్టీలో మరింత కీలక పాత్ర ఇవ్వాలని ఆయన సూచించారని గుర్తు చేశారు. ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి కావాలనే వ్యాఖ్యలకు రాబర్ట్ వాద్రా కూడా మద్దతు పలికారని, ఇది కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత సంక్షోభాన్ని వెల్లడిస్తోందని పూనవాలా అన్నారు. రాహుల్ గాంధీ సామర్థ్యంపై రాబర్ట్ వాద్రాకు నమ్మకం లేనట్లుగా ఉందని అన్నారు. రాహుల్ గాంధీకి ప్రజల్లోనే కాదు, సొంత పార్టీలో కూడా నమ్మకం లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబ పార్టీ అని ఆయన విమర్శించారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షానవాజ్ హుస్సేన్ కూడా ఈ అంశంపై స్పందించారు. లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో తేజ్ ప్రతాప్ యాదవ్, తేజస్వి యాదవ్ మధ్య విభేదాలు ఉన్నట్లే, కాంగ్రెస్‌లో రాహుల్, ప్రియాంక మధ్య విభేదాలు తలెత్తాయని అన్నారు. ప్రధానమంత్రి కావాలనే కలలు కనే హక్కు అందరికీ ఉంటుందని ఆయన అన్నారు. బీజేపీలో ఎవరైనా ప్రధానమంత్రి కావొచ్చని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రియాంక గాంధీ ప్రధాని కావాలని కలలు కనే హక్కు రాబర్ట్ వాద్రాకు ఉందని, కానీ రాబోయే 50 ఏళ్లు బీజేపీయే అధికారంలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రియాంక గాంధీని ఎంపిక చేయాలని ఆ పార్టీ ఎంపీ ఇమ్రాన్ మసూద్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రాబర్ట్ వాద్రా కూడా స్పందించారు. ప్రియాంక ప్రధాని కావాలని చాలాచోట్ల నుంచి డిమాండ్లు వస్తున్నాయని, తాను కూడా రాజకీయాల్లోకి రావాలని అందరూ కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రియాంక ద ృష్టి ప్రజా సమస్యలపైనే ఉందని ఆయన అన్నారు.

# డాక్టర్ తంగరాజ్‌కు విజ్ఞానశ్రీ పురస్కారం

ఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా డాక్టర్. కె తంగరాజ్ విజ్ఞాన శ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో అత్యున్నత సేవలు అందించినందుకు గానూ కేంద్రం ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. మానవ జన్యుశాస్త్రంతో పాటు తదితర అంశాలపై డా.తంగరాజ్ విశేష పరిశోధనలు జరిపారు. డాక్టర్. తంగరాజ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ ఫింగర్ ప్రింటింగ్- అండ్ డయాగ్నోస్టిక్ సెంటర్ విభాగం డైరెక్టర్‌గా ఉన్నారు. ఈయన భారత జనాభాలోని జన్యు వైవిధ్యం అనే అంశంపై విస్త ృతంగా పరిశోధనలు చేశారు. వాటితో పాటు భారత ఉపఖండానికి సంబంధించిన పూర్వీకుల మూలాలు, వలసలు గురించి శాస్త్రీయంగా సమాకూర్చారు. అండమాన్ గిరిజన తెగలపై ఈయన చేసిన అధ్యయనాలు మానవ పరిణామ క్రమాన్ని అర్థం చేసుకోవడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచాయి. వీటితో పాటు డాక్టర్ తంగరాజ్ దక్షిణాసియాలో ఎక్కువగా కనిపించే జన్యు వ్యాధులు గురించి పరిశోధనలు జరిపి వాటి నిర్ధారణ పద్ధతులు తదితర అంశాలపై క ృషిచేశారు. దీంతో ఈయన సేవలకు మెచ్చిన కేంద్రప్రభుత్వం 2025 సంవత్సరానికి గానూ విజ్ఞాన శ్రీ పురస్కారానికి ఈయనను ఎంపిక చేసింది.

విజ్ఞాన్ శ్రీ పురస్కారం

విజ్ఞాన్ శ్రీ పురస్కారాన్ని కేంద్రప్రభుత్వం 2024లో ప్రవేశ పెట్టింది. శాస్త్రసాంకేతిక రంగాల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచేవారి గౌరవార్థం ఈ వార్డును అందజేస్తారు. దీనిని నాలుగు విభాగాలుగా అందజేస్తారు.

విజ్ఞాన రత్న- అత్యున్నత గౌరవం జీవిత కాల క ృషికి, విజ్ఞాన్ శ్రీ- మధ్యస్థాయి శాస్త్రవేత్తలకు, విజ్ఞాన్ యువ- యువ శాస్త్రవేత్తలకు, విజ్ఞాన్ బ ృందం- శాస్త్రవేత్తల బ ృందానికి, ఇలా నాలుగు విభాగాలలో ఈ అవార్డుని అందజేస్తారు. ఈ పురస్కార ప్రధానం రాష్ట్రపతి చేతుల మీదుగా జరుగుతుంది. గతంలో ఈ అవార్డును శాంతిస్వరూప్ భట్నాగర్ పేరుతో ప్రధానం చేసేవారు.

## కేసీఆర్‌కు అధికారం దక్కనివ్వను..
# ఇదే నా శపథం: సీఎం రేవంత్

కోస్గి: తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్, ఆయన కుటుంబానికి అధికారం దక్కనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం మెదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పుడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు. నల్లమల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత సీఎం అయ్యా.

బీఆర్ఎస్, కేసీఆర్ గతమే..

2029 అసెంబ్లీ ఎన్నికల్లో 119 సీట్లు అయితే.. 2/3 వంతు మెజార్టీతో 80కి పైగా సీట్లతో మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం. ఒకవేళ 153 సీట్లయితే.. 100కి పైగా స్థానాల్లో విజయం సాధించి రెండో సారి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు రాసి పెట్టుకోండి.. ఇదే నా సవాల్. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డపై నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం... వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారమనేది కల. భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ గతమే.. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్. గత చరిత్రతో ఒరిగేదేమీ లేదు.

కేసీఆర్ అసెంబ్లీకి వస్తే.. ఏ అంశంపైనైనా చర్చిద్దాం

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాం. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చాం. కంటోన్మెంట్‌లో బండకేసి కొట్టాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బోరబండలో బండ కింద పాతిపెట్టినం. 12,726 పంచాయతీల్లో 8,335 మంది సర్పంచ్‌లను గెలిపించుకున్నాం. ఇన్ని సార్లు ఓడించినా.. ఇంకా నాదే పైచేయి అంటారా? 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తేల్చుకుందాం రండి. ఇప్పటికైనా కేసీఆర్ వయసును గౌరవిస్తాం. ఈనెల 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి. మీరు చెప్పిన అన్ని అంశాలపై చర్చిద్దాం రండి. అసెంబ్లీలో చర్చించకుండా ఫాంహౌస్‌లో నిద్రపోయి.. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీసుకు వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టడం కాదు. నిజమైన చర్చ అసెంబ్లీలో చేద్దాం.. ఎవరు ఏం మాట్లాడుతున్నారో ప్రజలు వింటారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# 2029 ఎన్నికల్లో అదే చేస్తానని ప్రకటన!

హైదరాబాద్: తెలంగాణా జాగ ృతి అధ్యక్షురాలు కవిత తాను బీఆర్ఎస్ లోకి మళ్ళీ వెళ్ళేది లేదని, ఘర్ వాపసీ ఉండబోదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తానని కూడా కవిత ప్రకటించారు. తాను ఎవరూ వదిలిన బాణం కాదని, ప్రజలు వదిలిన బాణం అని ఆమె పేర్కొన్నారు. తనను ఆపరేట్ చేసే అంత సీన్ ఎవరికీ లేదన్నారు. 2029 ఎన్నికల్లో స్వతంత్రంగానే పోటీ చేస్తానని ఆమె ప్రకటించారు.

బీఆర్ఎస్ లోకి వెళ్ళేది లేదని తేల్చేసిన కవిత

యాదాద్రి భువనగిరిలోని వివేరా హోటల్లో 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. తాను మళ్ళీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా పార్టీలోకి రావాలని పిలిచినా వెళ్ళేది లేదన్నారు. కారణం చెప్పకుండా తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై ఆమె మరోసారి ఆవేదన వ్యక్తం చేశారు. తాను చేసిన తప్పు ఏమిటో చెప్పకుండా తనను సస్పెండ్ చేసి బయటకు గెంటేశారు అన్నారు.

పెద్దల భూములను కాపాడటం కోసం పేదల భూములు లాక్కున్నారన్న కవిత

ఇప్పటివరకు 16 జిల్లాలను పర్యటించి ప్రజా సమస్యలను అధ్యయనం చేస్తూ, వాటిపై పోరాటానికి కార్యాచరణ రూపొందిస్తున్నానని కవిత తెలిపారు. ఉమ్మడి యాదాద్రి జిల్లాకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికి కూడా నీరు అందలేదని ఆమె విమర్శించారు. పెద్దల భూములు కాపాడేందుకు ట్రిపుల్ ఆర్ కోసం పేదల భూములను బలవంతంగా లాక్కున్నారని కవిత మండిపడ్డారు.

రీజినల్ రింగ్ రోడ్ నిర్వాసిత రైతుల కోసం పోరాటం చేస్తానని స్పష్టం

రీజనల్ రింగ్ రోడ్ ప్రాజెక్టు నిర్వాసిత రైతుల సమస్యలపై రైతుల పక్షాన తాను పోరాటం చేస్తానని అన్నారు. రాయిగిరి, తిమ్మాపురం, బస్వాపూర్ వంటి ప్రాంతాల రైతులతో కలిసి మాట్లాడిన కవిత, ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో చిన్న రిజర్వాయర్‌ను పెద్దదిగా మార్చి రైతుల భూములు లాగేసుకున్నారని ఆరోపించారు.

కేంద్రమంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తామన్న కవిత

కొన్నిచోట్ల మూడుసార్లు మారిన ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌లను అంగీకరించబోమని ఆమె కరాఖండిగా చెప్పారు. ఈ విషయమై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులపై ఇద్దరు మంత్రుల పనితీరును కవిత ప్రశ్నించారు. ఇంకా అనేక సమస్యలపైన స్పందించిన కవిత పేద విద్యార్థులకు వెంటనే బోధనా రుసుములు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు.

# రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: చారిత్రాత్మకమైన బయ్యారం చర్చి నిర్మించుకొని 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చర్చ్ కు చేరుకున్న సోదర సోదరీమణులందరికీ, స్నేహితులకు, రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బయ్యారం చర్చ్ కు రావడం ఫాదర్ తో ప్రార్థనలు చేయించుకొని కేవలం మధిర నియోజకవర్గంలోని కుటుంబాలకే కాకుండా రాష్ట్రం, దేశంలోని అన్ని కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రధానంగా మానవ మనుగడకు ప్రపంచవ్యాప్తంగా సహజీవనంతో జీవించేలా తద్వారా మానవ మనుగడకు మనం అంతా ప్రేమతో ఆప్యాయతో బతికేలా ఉండాలని ప్రతి సంవత్సరం ఈ చర్చి నుంచి ప్రభువును ప్రార్థిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ప్రభువు ఆశీర్వాదాలు ఉండాలని మంచి జరగాలని, కుటుంబాలు బాగా ఎదిగి పిల్లలు మంచిగా చదువుకొని ఎదగాలని ఫాదర్ తో ప్రార్థన చేయించుకుని ఇక్కడి నుంచి బయలుదేరుతాం. కేవలం ప్రార్థనలు చేయించుకుని బయలుదేయటమే కాదు ప్రభువు ఏ సందేశాన్ని అయితే మానవాళికి అందించారూ ఇతరుల



కోసం, వారి ఇబ్బందుల నుంచి బయటపడేయడం కోసం ఎలా జీవించాలో ప్రభువు జీవితం మనకు నేర్పిస్తుంది అన్నారు. ఒకరికి మరొకరు సహాయ సహకారాలతో జీవించేందుకు ప్రభువు ఆశీస్సులు మనందరిపై ఉండాలని ప్రభువును ప్రార్థిస్తున్నాను అన్నారు. ప్రజలందరి యోగక్షేమాల కోసం ఈ అధికారం ఉపయోగపడే విధంగా మన ఆలోచనలు మనం మార్గం ఉండేటట్టుగా ప్రభువు మనల్ని నడిపించాలని ఆ ప్రభువును కోరుకుంటున్నానని తెలిపారు. ప్రభువు చూపించిన మార్గంలో పయనిస్తూ తోటి వారి కోసం పనిచేద్దామని మరోసారి ఎంతో చారిత్రాత్మకమైన ఈ బయ్యారం చర్చి నుంచి 125 సంవత్సరాలు పూర్తి



చేసుకుని ఎంతో వైభవంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారని తెలుసుకొని ఆ వేడుకలు వైభవంగా జరగాలని ప్రపంచవ్యాప్తంగా శాంతి సందేశం వెళ్లేలా ఉత్సవాలు భారీగా ఉండాలని తాను కోరుకుంటున్నాను. బయ్యారంలో అభివృద్ధి కోసం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం భగవంతుడు నిండుగా మనకు శక్తిని ఇవ్వాలని ఆయన శక్తితో వచ్చే అధికారం హోదాతో కూడా ప్రజా సంక్షేమ కోసం ఉపయోగపడేట్టుగా మన ఆలోచనలు మన మార్గాన్ని నడిపించే విధంగా వారు ఆశీర్వదిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ రాబోయే రోజుల్లో మంచి జరగాలని ఈ క్రిస్మస్ సందర్భంగా విస్మస్ శుభాకాంక్షలు తో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందరికి తెలియజేస్తున్నాను.

## 'బాహుబలి' రాకెట్ ప్రయోగం విజయవంతంపై ఇస్రోకు
## ఏపీ గవర్నర్, సీఎం అభినందనలు

శ్రీహరి: శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈరోజు విజయవంతంగా ప్రయోగించిన ఎల్వీఎం3-ఎం6 మిషన్‌పై దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహమైన బ్లూబర్డ్ బ్లాక్-2ను కక్ష్యలోకి చేర్చిన ఈ ప్రయోగాన్ని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు విజయవంతం చేశారు. ఈ ఘన విజయంపై ఏపీ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. భారత భూభాగం నుంచి ఇప్పటివరకు ప్రయోగించిన అత్యంత భారీ ఉపగ్రహమిదేనని పేర్కొన్న ఆయన, ఈ మిషన్ దేశానికి మరో మైలురాయిగా నిలిచిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కూడా 'ఎక్స్' వేదికగా ఇస్రో బ ృందాన్ని అభినందించారు. అత్యంత భారీ ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ద్వారా భారత వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం మరింత బలోపేతమైందన్నారు. ప్రపంచ స్థాయిలో విశ్వసనీయ లాంచ్ భాగస్వామిగా భారత్‌కు మరింత గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, హెచ్‌ఆర్‌డీ శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా 'బాహుబలి'గా పేరుగాంచిన ఎల్వీఎం3 రాకెట్ విజయంపై శాస్త్రవేత్తలను ప్రశంసించారు. ఇది భారత వాణిజ్య ప్రయోగాల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘట్టమని అన్నారు. ఇక వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేశారు. ఈ విజయం భారత శాస్త్రీయ ప్రతిభకు నిదర్శనమని, దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.

## హెచ్-1బీ వీసాల లాటరీ విధానానికి స్వస్తి..
# భారత యువతకు సవాల్

ఢిల్లీ: అమెరికాలో హెచ్-1బీ వర్క్ వీసా విధానాన్ని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం పూర్తిగా మార్చేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు అమలులో ఉన్న లాటరీ విధానాన్ని రద్దు చేసి, నైపుణ్యం, అధిక వేతనాల ఆధారంగా వీసాలు కేటాయించే 'వెయిటెడ్ సెలక్షన్' విధానాన్ని ప్రవేశపెట్టనుంది. ఈ కొత్త నిబంధనలు 2026 ఫిబ్రవరి 27 నుంచి అమల్లోకి రానున్నాయి. 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన హెచ్-1బీ రిజిస్ట్రేషన్ సీజన్ నుంచే ఈ మార్పులు వర్తిస్తాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రకారం ప్రతి ఏడాది సుమారు 85 వేల హెచ్-1బీ వీసాల కేటాయింపుపై ఈ విధానం ప్రభావం చూపనుంది. తక్కువ వేతనాలకు విదేశీ కార్మికులను తీసుకొచ్చేందుకు కొందరు యజమానులు లాటరీ వ్యవస్థను దుర్వినియోగం చేశారని యూఎస్‌సీఐఎస్ ప్రతినిధి మాథ్యూ ట్రాగెసర్ ఆరోపించారు. అందుకే అధిక నైపుణ్యం, ఎక్కువ జీతాలు పొందే ఉద్యోగులకు ప్రాధాన్యం ఇస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం భారతీయులపై భారీ ప్రభావం చూపనుంది. హెచ్-1బీ వీసా ద్వారా అమెరికాలో ఉద్యోగాలు పొందుతున్న వారిలో భారతీయ టెక్ నిపుణులు, వైద్యులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ముఖ్యంగా కెరీర్ ఆరంభ దశలో ఉన్న యువ భారతీయులకు ఈ కొత్త వేతన ప్రమాణాలు అడ్డంకిగా మారనున్నాయి. ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వం హెచ్-1బీ వీసాలపై ఏడాదికి అదనంగా 1 లక్ష డాలర్ల ఫీజు విధించే ప్రకటన చేసింది. మరోవైపు ధనవంతుల కోసం 10 లక్షల డాలర్ల 'గోల్డ్ కార్డ్' వీసాను కూడా ప్రవేశపెట్టింది. అమెరికా కంపెనీలు ఆవిష్కరణలు, ఆర్థిక వ ృద్ధికి హెచ్-1బీ వీసాలు కీలకమని సమర్థిస్తుంటే, విమర్శకులు మాత్రం ఇవి ఎంట్రీ-లెవెల్ ఉద్యోగాలకే ఎక్కువగా వెళ్తున్నాయని వాదిస్తున్నారు. మొత్తం మీద ఈ కొత్త విధానం అమెరికా ఉద్యోగ విపణిపైతో పాటు వేలాది భారతీయుల భవిష్యత్తుపై కూడా ప్రభావం చూపనుంది.

# భాజపా విధానాలతో చిరు వ్యాపారులకు దెబ్బ
## భాజపా మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాడాలి

ఇంటర్నెట్‌డెస్క్: భాజపా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చిన్న వ్యాపారాలు చేసేవారిని.. ముఖ్యంగా వైశ్య వర్గాన్ని దెబ్బతీస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ వర్గానికి తాను మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భాజపా మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వైశ్య వర్గానికి చెందిన వ్యాపారులతో రాహుల్ భేటీ అయ్యి మాట్లాడారు. చర్చల అనంతరం వారి సమస్యలపై రాహుల్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'మా వ్యాపారం పతనానికి దగ్గరగా ఉంది.. అంటూ వైశ్య సమాజం నుంచి వచ్చిన ఆవేదన నన్ను తీవ్రంగా కలచివేసింది. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడిన సమాజం.. నేడు ఇలా నిరాశలో కూరుకుపోవడం ఓ హెచ్చరిక లాంటిది. గుత్తాధిపత్య సంస్థలకు స్వేఛనేచ్చి.. చిన్న, మధ్యతరహా వ్యాపారులపై అధికారం, జీఎస్టీ వంటి విధానాలతో ప్రభుత్వం భారం మోపుతోంది. ఇది కేవలం విధాన వైఫల్యం మాత్రమే కాదు. ఉత్పత్తి, ఉపాధితో పాటు భారత భవిష్యత్తు పైనా ప్రత్యక్ష దాడి' అని ఆరోపించారు. భాజపా ప్రభుత్వ మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని రాహుల్ ఈ సందఠరేగా పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో దేశ వాణిజ్యానికి వెన్నెముక అయిన వైశ్య వర్గానికి తాను మద్దతుగా నిలబడతానన్నారు.

# సంక్రాంతికి పల్లె సీమల్లో అన్న క్యాంటీన్లు

అమరావతి: గ్రామీణ ప్రజలకు సంక్రాంతి కానుకగా అన్న క్యాంటీన్లు రానున్నాయి. గ్రామీణ ప్రాంతాలైన నియోజకవర్గ, మండల కేంద్రాల్లో 70 క్యాంటీన్లు ఒకేసారి ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. వివిధ దశల్లో ఉన్న వీటి నిర్మాణాలు జనవరి 10లోగా పూర్తి చేయనున్నారు. జనవరి 13-15 మధ్య క్యాంటీన్లు ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పట్టణ ప్రాంతాల్లో 205 అన్న క్యాంటీన్లు ప్రారంభించింది. రోజూ వీటిలో మూడు పూటలా కలిపి 2 లక్షల మందికిపైగా ప్రజలు భోజనం చేస్తున్నారు. ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. పూటకు రూ.5కే ఆహారం సరఫరా చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం 70 మంజూరు చేసింది

7.20 కోట్ల మందికి

నగరాలు, పట్టణాల్లో ప్రారంభించిన 205 క్యాంటీన్లలో ఇప్పటి వరకు 7.20 కోట్ల మందికిపైగా పేదలకు ఆహారం అందించారు. వీరిలో అత్యధికంగా 3.16 కోట్ల మంది మధ్యాహ్న భోజనం చేశారు. ఉదయం అల్పాహారం 2.62 కోట్లు, రాత్రిఅల్పాహారం 1.42 కోట్ల మందికి సరఫరా చేశారు. విశాఖపట్నం, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అత్యధిక సంఖ్యలో పేదలు వస్తున్నారు.

## న్యూ ఇయర్ వేడుకల వేళ.. హద్దులు దాటితే కఠిన చర్యలు
## హైదరాబాద్ సీపీ సజ్జనార్

హైదరాబాద్: నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకునేలా చూడడానికి హైదరాబాద్ పోలీసులు సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలో న్యూ ఇయర్ ఈవెంట్లలో నిర్వాహకులు గానీ, ప్రజలు గానీ హద్దులు దాటినా లేక నిబంధనలు అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. "నిబంధనలు ఉల్లంఘిస్తే కొత్త సంవత్సరం సంతోషం లేకుండా పోతుంది" అంటూ ఆయన వార్నింగ్ ఇచ్చారు. న్యూ ఇయర్ సందర్భంగా నగరంలో నిర్వహించే పార్టీలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన విధి విధానాలపై సీపీ సజ్జనార్ క్షేత్రస్థాయి పోలీస్ సిబ్బందితో వీడియో కానరెన్స్ నిర్వహించారు. ఈ సందఠరేగా భద్రతా ఏర్పాట్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఈవెంట్ జరిగే ప్రాంతంలో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అలాగే పార్టీల నిర్వహణకు ముందుగా పోలీస్ అనుమతిని తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి పొందాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే వేడుకల్లో సౌండ్ సిస్టమ్‌లు, లౌడ్ స్పీకర్లు రాత్రి 10 గంటలకే పూర్తిగా నిలిపివేయాలని సీపీ స్పష్టం చేశారు. శబ్ద కాలుష్యంపై ఫిర్యాదులు వస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మహిళల భద్రతపై ప్రత్యేక ద ృష్టి సారించిన పోలీసులు, 15 షీ టీమ్స్ బ ృందాలను మఫ్టీలో రంగంలోకి దింపనున్నట్లు తెలిపారు. ఈ నెల 31 అర్ధరాత్రి నగరమంతటా డ్రంకెన్ డ్రైవ్‌పై ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు సీపీ సజ్జనార్ వెల్లడించారు. రాత్రి 9 గంటల నుంచే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ప్రారంభమవుతాయని, అన్ని ప్రధాన రహదారులు, జంక్షన్ల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రజలు ఆనందంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని, అయితే చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని హైదరాబాద్ పోలీసులు కోరుతున్నారు.

# అధికారుల నిర్లక్ష్యాన్ని సహించం

ఖమ్మం: రాష్ట్ర ప్రగతిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాధికారులు, ఉద్యోగులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఇకపై నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. "మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం ఎదిగేందుకు 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించాం. మానవ సంపద స ృష్టించడం కీలకం. తద్వారా రాష్ట్రానికి పెద్ద ఎత్తున సంపద సమకూరుతుంది. విలువైన మానవ వనరులను స ృష్టించేందుకు విద్యారంగంపై ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోంది. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం, న్యూట్రిషన్ ఫుడ్ ద్వారా వారికి మంచి ఆరోగ్యం అందించి విలువైన మానవ వనరులు స ృష్టించాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యం. ప్రభుత్వ, జిల్లా పరిషత్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. జిల్లా కలెక్టర్ మొదలు అధికారులు అందరూ విద్యాసంస్థలను పర్యవేక్షించి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. ఈ కార్యక్రమం పక్కాగా జరిగితే అదుతమైన ఫలితాలు సాధిస్తాం. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఏదైనా ఘటన జరిగితే అందుకు ఇన్‌ఛార్జి అధికారిని బాధ్యునిగా చేస్తాం. గోదాముల్లో వస్తువులను కుక్కినట్టుగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులను నమోదు చేసుకుంటున్నారు. ఇక నుంచి ప్రైవేటు విద్యాసంస్థలకు ఉండాల్సిన అర్హతలు, సౌకర్యాలపై ఒక చెక్ లిస్ట్ పెట్టుకొని అవన్నీ ఉంటేనే అధికారులు అనుమతులు ఇవ్వాలి. సౌకర్యాలు లేని విద్యాసంస్థలను అప్‌గ్రేడ్ చేసుకోవాలని వెంటనే తెలియజేయండి" అని డిప్యూటీ సీఎం అన్నారు.

## తిరుపతి వైకుంఠ ఏకాదశి భద్రతా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

తిరుపతి : తిరుపతి ఎస్పీ కార్యాలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు, భద్రతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరామయుడు హాజరయ్యారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. డిసెంబరు 30, 31, జనవరి 1వతేదీల్లో లక్షా 80వేలమంది భక్తులు దర్శనం చేసుకునే అవకాశం టీటీడీ కల్పించిందన్నారు. ఈ క్రమంలో రద్దీ ఎక్కువగా ఉండబోతుందని.. తిరుపతి బస్టాండ్, రైల్వేస్టేషన్, ప్రధాన కూడళ్లు, స్థానిక ఆలయాల వద్ద భద్రతను రెట్టింపు చేస్తున్నామని.. డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామన్నారు.

## హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ డి-నోటిఫికేషన్‌కు ఎమ్మెల్యే వినతి



నేరెడ్ మెట్, డిసెంబర్ 24:**(నేటి శుభోదయ):** మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అమీర్‌పేట్‌లోని స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లో ఉన్న హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీపీవో రవీందర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి, మాస్టర్ ప్లాన్ వల్ల ప్రభావితమవుతున్న కాలనీలను డి-నోటిఫికేషన్ చేయాలని వినతి పత్రం అందజేశారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వీర్జాలగూడ ప్రాంతంలో మాస్టర్ ప్లాన్ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే గౌతమ్ నగర్ డివిజన్‌లో ప్రతిపాదిత 66 అడుగుల రోడ్డును మాస్టర్ ప్లాన్ నుంచి తొలగించాలని ఎమ్మెల్యే కోరారు. ఎన్నేళ్లుగా నివసిస్తున్న ప్రజల జీవన హక్కులను కాపాడాలని అధికారులను విజ్ఞప్తి చేస్తూ, అవసరమైతే ఈ అంశాన్ని ప్రభుత్వ స్థాయిలో ప్రస్తావిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మేకల రాము యాదవ్, ఇతర స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి మరింత తోడ్పాటు

### రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ సెక్రెటరీని కలిసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే.....



నేరెడ్ మెట్, డిసెంబర్ 24:**(నేటి శుభోదయ):** మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ సెక్రెటరీ షఫీఉల్లాను మర్యాదపూర్వకంగా కలిసి, ముస్లిం-క్రైస్తవ మైనార్టీలకు సంబంధించిన పలు కీలక సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ముస్లిం, క్రైస్తవుల కోసం స్మశానవాటిక స్థలం కేటాయించాలని, అలాగే గత సంవత్సరం వక్ఫ్ ప్రాపర్టీల్లో చేర్చిన పలు కాలనీ నివాస ప్రాంతాలను ప్రోబిటేడ్ ప్రాపర్టీస్ (22-ఏ) జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. దీనికి స్పందించిన సెక్రెటరీ షఫీఉల్లా, మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో నంద ప్రసాద్, ప్రభాకర్ రావు, నాగేశ్వర రావు, బి.టి. శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, మొహ్సిన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరిలో డ్రైనేజీ, త్రాగునీటి పనులు వేగవంతం చేయాలి....

### జలమండలి అధికారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి....



నేరెడ్ మెట్, డిసెంబర్ 24:**(నేటి శుభోదయ):** మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, డీఓపీ శ్రీధర్లను మర్యాదపూర్వకంగా కలిసి, మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, త్రాగునీటి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి కొరత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కాలనీల్లో త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోర్వెల్ పంపులకు అవసరమైన విద్యుత్ మీటర్ సౌకర్యాన్ని వెంటనే కల్పించాలని వినతిపత్రం అందజేశారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో ఆలస్యం జరగకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వినతికి స్పందించిన జలమండలి అధికారులు సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, రమేష్, వివిధ కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### ఏసుప్రభు, మేరీమాత, దేవదూతల వేషధారణలో కనువిందు చేసిన చిన్నారులు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కరెస్పాండంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య







ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పశువులపాక సెట్టింగ్ ఏర్పాటు చేసి ఏసుప్రభు రాకను దేవదూతలు తెలియజేసే సన్నివేశాలను చిన్నారులు ప్రదర్శించారు. ఏసుప్రభు, మేరీ మాత వేషధారణలో క్రీస్తు జనన వేడుకను సంబరంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పాఠశాల విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ





యేసు ప్రభు జనన వేడుక లోకానికి పర్వదినం అని తెలిపారు. యేసు ప్రభు అందించిన బోధనలు





కరుణా, శాంతి సమాధానం అందరూ అలవర్చుకోవాలన్న సందేశాన్ని మనకు తెలియజేశారని తెలిపారు. తమ పాఠశాలలో అన్ని పర్వదినాల వేడుకలను నిర్వహించడం ద్వారా అన్ని మత ధర్మాల సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఏడాదిలో బీఆర్ఎస్ పార్టీకి కష్టాలు?



హైదరాబాద్, నేటి శుభోదయ :: కొత్త ఏడాదిలో బీఆర్ఎస్ కు కష్టాలు స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నాయి. న్యూ ఇయర్ లో గులాబీ పార్టీ నేతలను మూడు ప్రధానమైన కేసులు ఉక్కిరిబిక్కిరి చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వరుసగా ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేసు, కాళేశ్వరం అవినీతి కేసుల్లో విచారణలు షురూ కానున్నాయి. ప్రధానంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్ రావు, కేటీఆర్ ను విచారించేందుకు సిట్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది. మరోవైపు ఫార్ములా ఈ రేసు కేసు కూడా జనవరిలో స్పీడప్ అందుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ లోపు కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ను విచారించేందుకు కేంద్ర హోం శాఖ నుంచి క్లియరెన్స్ వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

### సంక్రాంతి తర్వాత విచారణ పర్వం

సంక్రాంతి పండగ తర్వాత ఆయా కేసుల్లో వరుస విచారణలు మొదలుకానుంది. ఓ కేసు తర్వాత మరో కేసులో కీలక నేతలైన కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు విచారణలను ఎదుర్కోక తప్పదని ప్రచారం జరుగుతున్నది. సరిగ్గా అదే సమయంలో మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కానుంది. దీంతో పార్టీ కేడర్ లో గందరగోళ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఇంటెలిజెన్సీ చీఫ్ ప్రభాకర్ రావు పోలీసు విచారణలో పలు కీలక విషయాలు వెల్లడించినట్లు తెలుస్తున్నది. ఆయన ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కేసును విచారిస్తున్న సిట్ ఆఫీసర్ల టీమ్ ముందుగా హరీశ్ రావు, కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చి విచారణ జరిపేందుకు ప్లాన్ చేస్తున్నట్లు స్పష్టమవుతున్నది. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు ఇచ్చి విచారణకు పిలవాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ కేసులో ఎవరిని ఎప్పుడు పిలవాలనే అంశంపై ఓ క్యాలెండర్ ను సైతం ఎంక్వయిరీ టీం రెడీ చేసినట్లు చర్చ నడుస్తోంది.

# ఇన్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్ లక్ష్యం

### డ్రగ్స్, మైనర్ల మద్యం విక్రయాలపై ఉక్కుపాదం – సీపీ సుధీర్ బాబు



నేరెడ్ మెట్, రాచకొండ కమిషనరేట్, డిసెంబర్ 24:**(నేటి శుభోదయ):** నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరగాలనే లక్ష్యంతో పటిష్ట చర్యలు చేపడుతున్నామని సుధీర్ బాబు తెలిపారు. రాచకొండ పరిధిలోని పబ్‌లు, బార్‌లు, రెస్టారెంట్లు, ఫామ్‌హౌస్‌లు, వైన్ షాపులు, ఈవెంట్ నిర్వాహకులతో రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి డీసీపీలు, అదనపు డీసీపీలు, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్లు హాజరయ్యారు. "ఇన్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్"గా వేడుకలు జరగాలి. ఒక్క ప్రమాదం కూడా జరగకూడదు. ఒక్క ప్రాణం కూడా పోకూడదని కోరుకుంటున్నానని సీపీ స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలు, యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా ట్రాఫిక్, ఎస్ఓటీ, షీ టీమ్స్, పెట్రోలింగ్ బృందాలు పూర్తి స్థాయిలో విధులు నిర్వహిస్తాయని తెలిపారు. ఔట్‌డోర్ కార్యక్రమాల్లో డీజే బాక్సులకు అనుమతి లేదని, బాణసంచా కాల్చడానికి వీల్లేదని స్పష్టం



చేశారు. ఈవెంట్లకు అనుమతించిన పరిమితికి మించి జనాన్ని అనుమతించరాదన్నారు. మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, షీ టీమ్స్ నిరంతరం పర్యవేక్షణ చేస్తాయని చెప్పారు. న్యూ ఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని, నిషేధిత డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పబ్‌లు, బార్‌లు, వైన్ షాపులు నిర్దేశిత సమయానికే మూసివేయాలని, మైనర్లకు మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. వాహనాల పార్కింగ్‌కు సరైన ఏర్పాట్లు చేయాలని, వ్యాపార సంస్థల పరిసరాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నగర శివార్లలోని ఫామ్‌హౌస్‌ల్లో నిర్వహించే కార్యక్రమాలు కూడా నిబంధనలకు లోబడి ఉండాలని, డ్రగ్స్ వినియోగం, అసభ్య నృత్య కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఉండదని స్పష్టం చేశారు. రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే యజమానులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి వేళ అధిక వేగం, బైక్ రేసులు నివారించేందుకు కొంత



సమయం పాటు ఫ్లైఓవర్లను తాత్కాలికంగా మూసివేయనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో మహేశ్వరం, ఎల్‌బీనగర్, మల్కాజిగిరి, యాదాద్రి డీసీపీలు, ఎస్ఓటీ, అడ్మిన్, ఎస్‌బీ, విమెన్ సేఫ్టీ, ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ, హెడ్‌క్వార్టర్స్ డీసీపీలు సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ అభ్యంతరాల పురోగతిపై కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే



నేరెడ్ మెట్, డిసెంబర్ 24:**(నేటి శుభోదయ):** మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ను మర్యాదపూర్వకంగా కలిసి, వార్డుల డీలిమిటేషన్ పునర్విభజనపై గతంలో సమర్పించిన అభ్యంతరాల పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలో అదనపు



రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణం, బాక్స్ డ్రైన్ల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు, పరిశుభ్రత మెరుగుదలకు పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంపు వంటి అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. దీనికి కమిషనర్ కర్ణన్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్లు రవికిరణ్, అపూర్వ చౌహాన్, బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్, మోసిన్, సంపత్ యాదవ్, గౌస్ ఇమ్రాన్, విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలి : భట్టి విక్రమార్క

### ఉప ముఖ్యమంత్రిని కలిసిన రెవెన్యూ ఉద్యోగుల నూతన కార్యవర్గం



ఖమ్మం, నేటి శుభోదయ ::: రెవెన్యూ సేవల్లో నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రెవెన్యూ ఉద్యోగులకు సూచించారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా యూనిట్‌తో పాటు ఖమ్మం, కల్లూరు డివిజన్లు, కలెక్టరేట్ యూనిట్ల నూతన పాలకవర్గ సభ్యులు బుధవారం ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో రెవెన్యూ యంత్రాంగం కీలక పాత్ర పోషించాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి బి.వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్, కోశాధికారి క్రాంతి కుమార్, గౌరవ అధ్యక్షులు రవీందర్, ముజాహిద్, సాయి నరేష్, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు సీహెచ్. సురేష్, కార్యదర్శి ఎం. శ్రీనివాస్, కల్లూరు డివిజన్ అధ్యక్షులు టి. కరుణాకర్ రెడ్డి, కార్యదర్శి డి. కరుణశ్రీ, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు పి. రాజేష్, కార్యదర్శి బి. రవి తదితర రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్థానికులకు కార్పొరేటర్ టికెట్ ఇవ్వాలి

### ఓల్డ్ నేరెడ్మెట్ వాసుల విజ్ఞప్తి



నేరెడ్ మెట్, డిసెంబర్ 24:**(నేటి శుభోదయ):** ఓల్డ్ నేరెడ్మెట్ గ్రామానికి చెందిన స్థానికులకే రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్ కేటాయించాలని కోరుతూ ఓల్డ్ నేరెడ్మెట్ గ్రామ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన ఓల్డ్ నేరెడ్మెట్ గ్రామం నుంచి నేరెడ్మెట్ ప్రాంతం ఏర్పడిందని తెలిపారు. అయితే ఇప్పటివరకు ప్రతిసారి మల్కాజ్‌గిరి లేదా ఇతర ప్రాంతాలకు చెందిన వారికే కార్పొరేటర్ టికెట్ కేటాయించడం వల్ల స్థానికులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల అభ్యర్థులను భుజాలపై మోస్తూ గెలిపించుకోవడం వరకు సహకరించినా, తమ ప్రాంతానికి న్యాయం జరగలేదని పేర్కొన్నారు. ఈసారి మాత్రం ఓల్డ్ నేరెడ్మెట్‌కు చెందిన స్థానిక వ్యక్తికే కార్పొరేటర్ టికెట్ ఇవ్వాలని గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కొత్తగా ఏర్పడిన బలరాం నగర్ డివిజన్‌లో ఓల్డ్ నేరెడ్మెట్ గ్రామం పూర్తిగా కలిసివుండగా, గ్రామంలో పది వేలకుపైగా ఓట్లు ఉన్నాయని గుర్తుచేశారు. చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా ఓల్డ్ నేరెడ్మెట్ పేరు ఒక గుర్తుగా ఉందని పేర్కొంటూ, ఆ డివిజన్‌కు 'ఓల్డ్ నేరెడ్మెట్' అనే పేరే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. స్థానికులకు టికెట్ కేటాయిస్తే రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి పార్టీకి గౌరవం తీసుకువస్తామని గ్రామ పెద్దలు, వాసులు హామీ ఇచ్చారు. ఈ అంశంపై చొరవ చూపి సానుకూలంగా స్పందించాలని నాయకత్వాన్ని వారు కోరారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

# పరీక్ష ఫీజులు చెల్లించండి

**ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరం లోని ఎస్ ఆర్ అండ్ బిజీఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాంతీయ అధ్యయన కేంద్రం ఆర్ సి సి 007 యందు చదువుతున్న డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు అనగా ఒకటి మూడు మరియు ఐదవ సెమిస్టర్ విద్యార్థులు ఈనెల 27వ తేదీలోగా తమ పరీక్ష ఫీజులను ఆన్లైన్లో చెల్లించాలని, అపరదా రుసుము 1000 రూపాయలతో జనవరి 7వ తేదీల్లోగా చెల్లించాలని అదేవిధంగా పిజి ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం సప్లమెంటరీ పరీక్షలు ఫీజులను చెల్లించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ జాకీరుల్లా అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ గుగులోత్ వీరన్న సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని వివరాలకు కళాశాల 7382929607కు సంప్రదించాలని లేదా డాక్టర్ బి.ఆర్.ఓయూ డాట్ ఆన్లైన్ వెబ్సైట్ని సందర్శించారని తెలియజేశారు.**

## 'స్వరమాధురి' కరపత్రం ఆవిష్కరణ



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 28 న స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఆధ్వర్యంలో ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో సినీ సంగీత విభావరి జరుగుతుందని సంస్థ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు, ఆరేపల్లి పున్నయ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు.ఆరోజు సాయంత్రం 6 గంటలకు సంగీత విభావరి ప్రారంభమవుతుందని,సంగీత ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కరారు.ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షులు జల్లా లక్ష్మీనారాయణ,గాయని వంజా మాలతినాయుడు, గాయకుడు కె జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పీ రెహమాన్

### రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ బుధవారం కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ముందుగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పని చేసే సిబ్బంది కోసం ప్రక్కనే ఉన్న భావనంలో విశ్రాంతి గదులను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పట్టణ ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.డిసెంబర్ నెల చివరి వారంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో తమ వంతు భాద్యతలను నిర్వర్తించాల నిసూచించారు. రాంగ్ రూట్,ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ లకు పాల్పడే వారికి జరిమానాలు విధించాలని అన్నారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు.ప్రతి ఒక్కరూ విధుల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజలకు సేవలందించాలని కోరారు.చివరగా పోలీస్ స్టేషన్లో అధికారులు, సిబ్బంది మధ్యలో సెమీ క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం త్రీ టౌన్ సీఐ శివప్రసాద్,ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్ సురేష్,సిబ్బంది పాల్గొన్నారు.







## ఎంపీ వద్దిరాజు క్రిస్టియన్ సమాజానికి శుభాకాంక్షలు



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర క్రిస్టియన్ సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఏసు ప్రభువు జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్లు పరమ పవిత్రంగా భావిస్తూ క్రిస్మస్ ను భక్తిప్రపత్తులతో ఘనంగా జరుపు కుంటారని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు. ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ,దయ,శాంతి,సామరస్యం,కరుణ ఆనాడు,నేటికీ,ఏనాటికి కూడా ఆచరణీయం, అనుసరణీయమన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన హయాంలో అన్ని ధర్మాలను సమద ృష్టితో ఆదరించారని, రాష్ట్రంలో శాంతి వెల్లివిరిసిందని, మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతికి విశేష ప్రాధాన్యతనిచ్చారని చెప్పారు.మైనారిటీలను ఉన్నత విద్యావంతులను చేసేందుకు గాను పెద్ద సంఖ్యలో గురుకులాలను ప్రారంభించి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను కేసీఆర్ అందించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించాలని ఆసక్తి చూపే యువతకు ఓవర్సీస్ స్కాలర్ షిప్పుల పేరిట 20లక్షల చొప్పున ఉచితంగా సాయమందించారని ఆయన వివరించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రార్థనాస్థలాల మరమ్మత్తులు,సుందరీకరణకు నిధులు ఇచ్చేవారని, పేదలకు నూతన దుస్తులు బహుకరించడమే కాక ఎల్బీ స్టేడియంలో వేలాది మందిని ఆహ్వానించి విందు ఏర్పాటు చేసేవారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.ఈ పండుగను,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి భక్తిభావంతో, శ్రద్ధాసక్తులతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షిస్తూ క్రిస్టియన్ సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## గోకవరం నుండి జగ్గంపేట వరకు బైక్ ర్యాలీగా వెళ్లి జ్యోతుల నవీన్ ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన గోకవరం టిడిపి నేతలు

నేటిశుభోదయ-గోకవరం.: పార్టీ కష్ట కాలం లో ఉన్నప్పుడు జిల్లా బాధ్యతలు చేపట్టి పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చిన నాయకుడు జ్యోతుల నవీన్ అని గోకవరం మండలం తెలుగు యువత అధ్యక్షులు పల్లేల బాబి అన్నారు. బుధవారం గోకవరం మండలం తెలుగు యువత అధ్యక్షులు పల్లెల బాబి ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నేతలు దాసరి తమన్న దొర, మంగ రౌతు రామక ృష?, బత్తుల సత్తిబాబు, గునిపే భరత్, గోకవరం టౌన్ టిడిపి అధ్యక్షులు పైలా శ్రీను, చింతల రామక ృష?, మోర్తా చిట్టి బాబు సహకారంతో గోకవరం నుండి జగ్గంపేట వరకు బైక్ ర్యాలీగా వెళ్లి జిల్లా టిడిపి అధ్యక్షుడిగా రెండవ సారి బాధ్యతలు చేపట్టిన జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి ఫోటో ప్రేమ్ జ్ఞాపికగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ జిల్లా పగ్గాలు చేపట్టి పార్టీని అధికారం లోనికి తీసుకురావడానికి అహర్నిశలు కష్టపడి పనిచేశారని ముఖ్యంగా నారా లోకేష్ పాదయాత్ర, చంద్రబాబు నాయుడు జిల్లాపర్యటించినప్పుడు ఆయన పర్యటన అడ్డుకుంటాకి ప్రయత్నిస్తే ఆయన ముందుండి పోరాడి నడిపించిన తీరు ప్రతి ఒక్కరిలోనూ నాటుకుపోయిందని ఆయన పార్టీ కోసం కూటమి ప్రభుత్వం అధికారం రావడం కోసం కాకినాడ ఎంపీ సీట్ కూడా వదులుకున్నారని అటువంటి నాయకుడికి మళ్ళీ జిల్లా పగ్గాల అప్పజెప్పడంతో మాఅందరికీఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు, పోసిన ప్రసాద్, రాయవరపు శ్రీనివాస్, ఆచంట రాజు, జి సన్యాసిరావు, పాలాడి శ్రీను, సోడిశెట్టి గోపి, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.రైటప్:నవిన్ కి జ్ఞాపిక ఫోటోను అందజేస్తున్నా టీడీపీ నాయకులు.





## టీఎన్జీవోస్ (ఆర్ అండ్ బి ) ఎంప్లాయిస్ ఫోరం ఖమ్మం జిల్లా ఏకగ్రీవ ఎన్నిక

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని ఎస్ ఈ (ఆర్ అండ్ బి ) సర్కిల్ కార్యాలయం , ఖమ్మం నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ రహదారులు, భవనముల శాఖ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని ఖమ్మం సర్కిల్ పరిధిలో పని చేస్తున్న సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ సెట్ నామినేషన్ రావటంతో ఏకగ్రీవంగా టీఎన్జీవోస్ (ఆర్ అండ్ బి ) ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా యూనిట్ ఉపాధ్యక్షులు బి.శ్రీధర్ సింగ్ ప్రకటించారు. ఎన్నిక అనంతరం జరిగిన కార్యక్రమానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథి గా విచ్చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ (ఆర్ అండ్ బి ) ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం సంతోషంగా ఉందని, అందరూ ఐక్యంగా ఉంటూ సభ్యుల సమస్యల పట్ల స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి క ృషి చేయాలని (ఆర్ అండ్ బి) శాఖ , ఖమ్మం జిల్లా ఉద్యోగులకు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జెడ్ ఎస్ జైపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉద్యోగులను కలిగిన (ఆర్ అండ్ బి) శాఖలో తెలంగాణ ఉద్యమం లో ఎంతో క ృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జెడ్. ఎస్. జైపాల్, టిఎన్జీవోస్ వైస్- ప్రెసిడెంట్స్ యర్రా రమేష్, లలిత కుమారి, సహాయ కార్యదర్శి తాళ్లూరి శ్రీకాంత్, హరికృష్ణ కోనార్, ప్రచార కార్యదర్శి, యర్రమళ్ళ శ్రీనివాసరావు రాధికా రెడ్డి, టిఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకరాచారి, జిల్లా మహిళా నాయకులు విజయ, మ ృదుల, టీఎన్జీవోస్ నాయకులు యాకుబ్ పాషా, మహమ్మద్ రఫీ,(ఆర్ అండ్ బి ) శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. నూతన టీఎన్జీవోస్ (ఆర్ అండ్ బి ) ఎంప్లాయిస్ ఫోరం, ఖమ్మం జిల్లా బాధ్యులుగా ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.













### ఎన్నికైన అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.

అధ్యక్షులుగా ఆర్ సూర్యనారాయణ,
సూపరింటెండెంట్ , ఎస్ ఈ (ఆర్ అండ్ బి ) సర్కిల్ ఖమ్మం లో పని చేస్తున్నారు.
కార్యదర్శిగా
జి. నరసింహారావు,
సీనియర్ అసిస్టెంట్ (ఆర్ అండ్ బి) డివిజన్ ఖమ్మం.
అసోసియేట్ అధ్యక్షులుగా
ఎం. డి . ఖాజా మియా,
ఉపాధ్యక్షుడు- ఒకటి
సి హెచ్ ఈశ్వర్,
ఉపాధ్యక్షుడు- రెండు
డి శ్రావణ్ కుమార్,
ఉపాధ్యక్షుడు - మూడు
ఎస్ కే మహమూద్,
ఉపాధ్యక్షురాలుగా (మహిళ)
ఎస్ నాగమణి,
సెక్రటరీజి
జి. నరసింహారావు,
సంయుక్త కార్యదర్శిగా - ఒకటి
బి. శివ క ృష? నాయక్,
సంయుక్త కార్యదర్శిగా - రెండు
టి శివ అరుణ్ కుమార్,
సంయుక్త కార్యదర్శిగా - మూడు
బివి మహేష్,
కోశాధికారిగా
వి ప్రకాష్,
ఆర్గనైజింగ్ కార్యదర్శిగా
బి. కిషోర్ చంద్,
పబ్లిసిటీ సెక్రటరీ
బి రవీందర్,
స్పోర్ట్స్ సెక్రటరీగా
కే శ్రీను,
ఆఫీస్ సెక్రటరీగా
కుమారి బి లహరిత,
ఈ.సి సభ్యుడు- ఒకటి బి కిరణ్ కుమార్,
ఈ.సి సభ్యుడు- రెండు
పి యుగంధర్,
ఈ.సి సభ్యుడు- మూడు
ఆర్ నాగేంద్రబాబు,
ఈ.సి సభ్యులుగా
కే శ్రీనివాసరావు
ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## గిరిజనుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

### ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి



మాచర్ల: ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్ 24 నేటి శుభోదయ: గిరిజనుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. మండల పరిధిలోని మిట్టగుడిపాడు గ్రామంలో రూ. 4 కోట్ల 10 లక్షల తో నూతనంగా నిర్మిస్తున్న గిరిజన సంక్షేమ పాఠశాల భవనాలకు జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ లావు స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. శంకుస్థాపన కార్యక్రమంఅనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమం, అభివ ృద్ధిని సమతాటిపై నడిపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కుప్పంతో సమానంగా నియోజకవర్గ అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రతిష్టమైన బాటలు వేస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, మండల కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెల్జాల్ గ్రామంలో రహదారిపై స్పీడ్ బ్రేకర్స్ కొరకై విన్నతి

### గ్రామపంచాయతీ లో కార్యదర్శి,పాలకమండలి అందుబాటులో లేనందున గ్రామపంచాయతీ కారోబార్ చంద్రకళ కి వినతి పత్రం అందజేత

### వెల్జాల్ గ్రామపంచాయతీ ప్రధాన రహదారిపై నా స్పీడ్ బ్రేకర్స్ వేయగలరని విన్నతి



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ప్రధాన రహదారిపై స్పీడ్,బ్రేకర్స్ నిర్మించాలని గ్రామానికి చెందిన యువకుడు తిరుమణి రవి గౌడ్ గ్రామపంచాయతీ కారోబార్ చంద్రకళకు వినతి పత్రం అంద జేయడం జరిగింది.రవి మాట్లాడుతూ వెల్జాల్ గ్రామ నివాసులం గత కొన్ని సంవత్సరాల నుండిఅనేకమార్లు గ్రామపంచాయతీ ద ృష్టికి వెల్జాల్ గ్రామ పంచాయతీ ప్రధాన రహదారిపై అనగా వెల్జాల్ నుండి మిడ్జిల్ కి వెళ్లే దారిలో పాత రైస్ మిల్క్ టర్నింగ్(06) ఆరో వార్డు ముందు మరియు వెనకాల వైపు అలాగే(05) ఐదవ వార్డ్ గడ్డపైన (03) మూడవ వార్డు బీసీ కాలనీకి వెళ్లే దగ్గర మరియు(03) మూడవ వార్డు అంబేద్కర్ విగ్రహం దగ్గర స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని నియంత్రణ చేయగలరని గతంలో కోరడం జరిగింది.ఈ స్పీడ్ బ్రేకర్స్ వల్ల పెద్దలకు,చిన్న పిల్లలకు,వృద్ధులకు,స్కూలుకు వెళ్లే విద్యార్థిని,విద్యార్థులకు, ప్రాణహాన్ని జరగకుండా ఉంటుందని ఈ విషయాన్ని ద ృష్టిలో ఉంచుకొని యుద్ధ ప్రాతిపదికన వేగవంతంగా పనులు చేయగలరని కోరుతున్నాము.గ్రామపంచాయతీ లో ప్రమాణ స్వీకారం చేసిన పాలకమండలి అందుబాటులో లేనందున గ్రామపంచాయతీ కారోబార్ చంద్రకళ కి వినతి పత్రం అందించడం జరిగిందని తెలిపారు.

## పెన్షనర్ బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలి

### ప్రభుత్వం స్పందించకపోతే దశల వారీ ఆందోళన

### ఖమ్మంలో పెన్షనర్ల దీక్షలను ప్రారంభించిన పరిశ పుల్లయ్య

### అధికారులకు వినతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుందని పెన్షనర్ల బకాయిలను ఏక మొత్తంగా తక్షణం చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య డిమాండ్ చేశారు. 20 మాసాలు గడిచినా బకాయిలను చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తుందని పెన్షనర్ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక - ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఈ ప్రభుత్వంలో చలనం లేకపోవడం శోచనీయమన్నారు. బుధవారం పెన్షనర్ల బకాయిలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ సమీపంలోని ధర్నాచౌక్ లో పెన్షనర్ల జేఏసి పిలుపుమేరకు ఒక రోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. దీక్షా శిబిరాన్ని పరిశ పుల్లయ్య ప్రారంభించగా దీక్షలో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ తమ సర్వీసు కాలంలో పొదుపు చేసుకున్న జిపిఎఫ్, జిఐఎస్, ఏపిజిఎల్ఐసి, సెలవు బత్యాన్ని ఇవ్వడంలో ప్రభుత్వం సాగదీత వైఖరిని అవలంభిస్తుందని 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ చేసిన ఏ ఒక్కరికి నేటి వరకు పూర్తి స్థాయిలో బకాయిలను చెల్లించలేదని ఆయన తెలిపారు. బకాయిలతో పాటు ఐదు డిఏలను కూడా విడుదల చేయాలని 2023 జూలై నుండి పిఆర్సి నివేదికను అమలు చేయాలని ఆయన తెలిపారు. పెన్షనర్లకు క్యాష్ లెస్ వైద్యాన్ని అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో అందజేస్తామని చెప్పినా ప్రస్తుత పాలకులు వైద్యం విషయంలో నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నారని తెలిపారు. తక్షణం అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేవిధంగా హెల్త్ కార్డులను అందజేయాలన్నారు. 398 వేతనంతో నియామకమైన ఉపాధ్యాయులకు వారు స్పెషల్ టీచర్గా పనిచేసిన కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని పుల్లయ్య కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయల రవికుమార్, సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఊదుగు వెంకటేశ్వర్లు, కనపర్తి నాగప్రసాద్, జి. లక్ష్మి సుజాత, ఊడుగు సుధాకర్, రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు ఎస్. జయరాం, రామారావు, ఎ. సాగర్, ఈ. రామకోటేశ్వరరావు, డి. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.











## క్రిస్మస్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన
### చావా శివరామకృష్ణవ శివరామకృష్ణ



తిరుమలాయపాలెం డిసెంబర్ 24( నేటి శుభోదయ): ఖమ్మం రూరల్ మండలంలోని వెంపటి నగర్ లో బానోత్ రంగ గారి ఆధ్వర్యంలో జరిగినటువంటి సెమీ క్రిస్మస్ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ గారు అనంతరం అక్కడికి విచ్చేసినటువంటి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి స్వీట్లు మరియు మహిళల సోదరీమణులకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ నాయకులు ముందడి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో క్రియేటివ్ డిజిటల్స్ ప్రారంభోత్సవం..



### పాల్గొన్న ప్రముఖులు..

శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: బుధవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలో సినీ టౌన్ థియేటర్ రోడ్ లో హరిక్రిష్ణ, రవి కుమార్ గౌడ్ ల ఆధ్వర్యంలో నూతన క్రియేటివ్ డిజిటల్స్ షాప్ ని, వారి ఆహ్వానం మేరకు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్,ఓం ప్రకాష్ గౌడ్, వీరేందర్ గౌడ్, మోహన్ ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్,మన్నేపల్లి సాంబశివ రావు, కృష్ణ పటేల్, నాగేశ్వర్ గౌడ్, తాండ్ర రాంచందర్ గౌడ్, తిరుపతి, సత్తిరెడ్డి, మన్నే విజయ్ ముదిరాజ్, నరేందర్, హరిక్రిష్ణ, రవి కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, కమలాకర్ రెడ్డి, పెదబాబు, శ్రీకాంత్, అభిజిత్, ప్రసాద్, శేఖర్ నాయుడు, నాని, మూర్తి, రామాంజనేయులు, రాము, పవన్ రెడ్డి, తదితరులు పాల్గొని హరి కృష్ణ, రవి కుమార్ గౌడ్ ల కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర మంత్రి 'నిమ్మల'ని మర్యాద పూర్వకంగా కలిసిన 'రూడా' చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ 'బొడ్డు'..

### టిడిపి జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన 'బొడ్డు'న సత్కరించిన మంత్రి నిమ్మల రామానాయుడు..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఎ.కె): రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజానగరం నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పురుషోత్తంపట్నం రైతుల సమస్యలు, మరియు జల వనరులు, సాగునీటి సదుపాయాలు, డ్రైనేజ్ వ్యవస్థ, వరద నివారణ చర్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలు, భవిష్యత్తులో అమలు చేయాల్సిన అభివృద్ధి ప్రణాళికలపై మంత్రితో





వివరంగా మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి నిమ్మల రామానాయుడు ఈ సందర్భంగా హామీ ఇచ్చినట్లు బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు. ఈ సమావేశం రాజానగరం నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం. తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బొడ్డు వెంకటరమణ చౌదరికి నిమ్మల రామానాయుడు శుభాకాంక్షలు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా రూడా చైర్మన్ మరియు రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరిని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సత్కరించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన బొడ్డు వెంకటరమణ చౌదరికి మంత్రి నిమ్మల రామానాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధి, పార్టీ బలోపేతం దిశగా ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తానని బొడ్డు వెంకటరమణ చౌదరి ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ స్వగృహంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్,ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు జాతీయ అవార్డుల గ్రహీత డాక్టర్ ఎంపీ బాబురావు స్వగృహంలో బుధవారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు.ఖమ్మం పట్టణంలోని అమరావతి నగర్ లో బాబురావు స్వగృహంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా శ్రీ బాలాజీ గ్రూప్ ఆఫ్ సంస్థల చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రవి హాజరై సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రిస్మస్ కేకును కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు బాబురావు కుటుంబంతో పాటు హాజరైనటువంటి బంధువులు





మిత్రులు స్నేహితులు పుర ప్రముఖులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరంవత్సవాయి రవిని బాబురావు కుటుంబం దుస్సాల్వాతో సన్మానించే క్రిస్మస్ ట్రేని బహుకరించారు.ఈ కార్యక్రమంలో బాబురావు సతీమణి ఎం జ్యోతి కుమార్తె స్వర్ణ మాధురి కుమారుడు పృథ్వి ప్రముఖ దైవజనులు టీఎస్ రాజు,ప్రముఖులు కుమార్ పరిమి గీతాశ్రీ పరిమి కృష్ణవేణి సిద్దు చందు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాంధ్రప్రదేశ్ రూపకల్పన దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
### రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాము
### ఈనెల 26వ తేదీ వరకు.. ఎన్టీఆర్ స్టేడియంలో జరగనున్న పోటీలు.
### 13 ఉమ్మడి జిల్లాల నుండి పోటీల్లో పాల్గొన్న.... మెన్స్, ఉమెన్స్ టీమ్స్
### దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీ రాష్ట్రంలో ఉంది. ఎమ్మెల్యే
### క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఉల్లాసం, ఆరోగ్యంతో పాటుగా...ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది: ఎమ్మెల్యే




గుడివాడ డిసెంబర్ 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): క్రీడాంధ్రప్రదేశ్ రూపకల్పనకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా



కృషి చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహంతో పాటుగా, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రభుత్వం అనేక విధాలుగా చేయూతనందిస్తుందన్నారు. ఏపీ ఖో ఖో ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో మహిళలు, పురుషుల విభాగంలో నిర్వహిస్తున్న 58వ ఎన్టీఆర్ మెమోరియల్ రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ప్రారంభించారు. ముందుగా ఫెడరేషన్ పెద్దలు, కూటమి నేతలతో కలిసి స్టేడియం ప్రాంగణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము పోటీల్లో పాల్గొన్న 13 జిల్లాల క్రీడాకారుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న ఉమ్మడి జిల్లాల సారథులు ఓత్ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ....ఏపీను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. మన దేశ గ్రామీణ సాంప్రదాయ అదుతే క్రీడల్లో ఒకటైన ఖో ఖో పోటీలు నేడు రాష్ట్రస్థాయిలో గుడివాడలో జరగడం సంతోషకరమన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, చదువులో మరింత రాణించడానికి, వారి సమగ్ర ప్రగతికి దోహదం చేస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి, విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడానికి క్రీడారంగంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.గత పాలకుల అస్తవ్యస్త విధానాలతో క్రీడా రంగానికి ఎంతో నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించి, క్రీడాంధ్రప్రదేశ్‌గా రూపొందించే లక్ష్యంతో దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చినట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే క్రీడల్లో పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఖో ఖో ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ బాచన చెంచు గరటయ్య మాట్లాడుతూ... క్రీడలకు నిలయమైన గుడివాడలో సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు మూడు రోజులపాటు పోటీలు జరుగుతాయని ఆయన వెల్లడించారు. పోటీల్లో



రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుండి మహిళలు, పురుషుల విభాగంలో జట్లు పాల్గొన్నట్లు చైర్మన్ గరటయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, ఏపీ ఖో ఖో ఫెడరేషన్ అధ్యక్షుడు మడకా ప్రసాద్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, కొడాలి రామరాజు, నిమ్మగడ్డ సత్యసాయి, స్టేడియం కమిటీ సభ్యులు వల్లభనేని ప్రసాద్, బొగ్గరపు తిరుపతయ్య ,ఖో ఖో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి హనుమంతరావు, ఉపాధ్యక్షుడు సీతారామి రెడ్డి, ఫెడరేషన్ పెద్దలు, స్టేడియం కమిటీ సభ్యులు,కూటమినాయకులు,కోకోక్రీడాకారులు,కోచ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా జల్లేపల్లి నూతన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకారం

తిరుమలాయపాలెం డిసెంబర్ 22 ( నేటి శుభోదయ) : తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో డిసెంబర్ 14న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నపర్తి రవి 189 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. ఈ సందర్భంగా సోమారంనాడు స్థానిక జల్లెపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గెలిచిన సర్పంచ్ అనపర్తి రవి మరియు పాలకవర్గం ప్రమాణ స్వీకారం గ్రామ కార్యదర్శి రమేష్ ముందుగా సర్పంచ్ అన్నపర్తి రవిని ఉప సర్పంచ్ రేఖ భద్రకాళి మరియు వరుస వార్డు మెంబర్లను ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన వారికి శుభాకాంక్షలు తెలియజేసి గ్రామ అభివృద్ధిలో అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మండలం కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మరియు వార్డు మెంబర్లను గెలిపించినందుకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నూతన గ్రామ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధిలో గ్రామ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జరిగిన ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని అవి మనసులో పెట్టుకొని ఎలాంటి మనస్పర్థలు పెట్టుకోవద్దని ఆయన వేడుకొన్నారు. వార్డు మెంబర్లు సమావేశాలు ఉన్నప్పుడు వారి యొక్క వార్డు సమస్యలు గుర్తించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఈ ఐదు సంవత్సరాలలో గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి మనమిచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చుకోవాలని కిరణ్ కుమార్ తెలియజేశారు. ముఖ్యంగా గ్రామాల్లో నడుస్తున్న బెల్టు షాపులన్నీ రాత్రి తొమ్మిది గంటలకల్లా మూసివేయాలని, వాటి వల్ల యువత మద్యానికి బానిసై పెదరులు బట్టి రాత్రిళ్ళు అరాచకాలు చేసే ప్రమాదం ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన హైస్కూల్ హెడ్మాస్టర్ దార రాజేష్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధితోపాటు అంగన్వాడీలు, పీఎస్ స్కూలు, హైస్కూల్ వాటిలో కూడా సమస్యలు పరిష్కరించే విధంగా పాలకవర్గం కృషి చేయాలని కోరారు. వారికి నూతనంగా ఎన్నికైనందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేఖా భద్రకాళి ఒకటవ వార్డు మెంబర్, ఎలక వీరస్వామి రెండవ వార్డ్ మెంబర్, పుల్లూరి నాగేంద్రబాబు మూడవ వార్డ్ మెంబర్, ఇండ్ల రవి నాలుగవ వార్డు మెంబర్, పుల్లూరి మంజుల ఐదవ వార్డ్ మెంబర్, పుల్లూరి లక్ష్మి ఆరవ వార్డు మెంబర్, గాదరి మస్తాన్ ఏడవ వార్డ్ మెంబర్, ఈడబోయిన దుర్గ ఎనిమిదవ వార్డు మెంబర్, గుగులోతు బధ్యానాయక్ తొమ్మిదవ వార్డ్ మెంబర్, తేజావత్ ఉపేందర్ పదవ వార్డ్ మెంబర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ భానోత్ వెంకన్న, ఉన్న వెంకయ్య, దండ్యాల లక్ష్మణరావు, మేకల సైదులు, రేఖ రామారావు, చిప్పరపల్లి రమేష్, పుల్లూరు వెంకన్న, ఎలక నరసయ్య, గాదరి బాబు, గాదరి వెంకన్న, ద డిదల రమేష్, దడిదల వెంకన్న, పోట్ల నాగేశ్వరరావు, నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కెపిహెచ్బి జనతా నగర్ లలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ డిసెంబర్ 24, 2025.: ఏసు బోధనలు శాంతికి సహనానికి చిహ్నాలని యావత్ ప్రపంచ మానవాళి ఆచరించదగ్గవని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ గారు పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ కల్చరల్ వెలేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరియు మూసాపేట జనతా నగర్ లోని న్యూ అపోలిస్టిక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. మంగళవారం రాత్రి కెపిహెచ్బి బస్ స్టాప్ లో నిర్వహించిన 16వ క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిధులుగా ఆయన తో పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి గారు, కల్చరల్ వెలేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్ శంకర్ గౌడ్, గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కృష? రాజ్ పుత్, పాస్టర్ జర్జ్ హెర్బట్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవ్ రావు, మేకల మైఖేల్, యేసు రాజు, గొట్టిముక్కల వెంకట్, పొన్నం రజిత, యూత్ అధ్యక్షులు సలీం,డేవిడ్ అబ్బాస్ సంజయ్ నారాయణ డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, క్రిస్టియన్ సోదర, సోదరీమణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంపిజే ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్




ఖమ్మం, నేటి శుభోదయ ::: మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) కార్యాలయంలో బుధవారం పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఎంపీజే ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం చాలా పుణ్య కార్యక్రమం అని, పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఎంపీజే సంస్థ చాలా మంచి కార్యక్రమలు చేయడం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని కోరారు. మైనారిటీ గురుకుల పాఠశాల పాఠశాల మరియు కళాశాలలో 2026-27 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల గురించి మరియు ఇక్కడ అందించే వసతుల గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీం, కోశాధికారిహకీం, వైస్ ప్రెసిడెంట్ రజాబ్అలీ, సెక్రటరీ సతీష్ సంస్థ సభ్యులు రఫీ, గఫర్,హుస్సేన్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.




## అంగనవాడిల ఆశాదీపం కూటమిపాలన



పులిచెర్ల, డిసెంబర్ 24,(నేటి శుభోదయ) :అంగనవాడి సిబ్బందికి కూటమిపాలన ఆశాదీపంలా ఉన్నదని. సింగల్ విండో అధ్యక్షుడు లెక్కల ధనంజయ నాయుడు, టిడిపి నాయకులు కుమార్ రెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల ఐసిడిఎస్ కార్యాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రొంపిచర్ల, పులిచెర్ల, సదుం మండలాలలోని అంగనవాడి కార్యకర్తలకు బుధవారం ఫైవ్ జి స్మార్ట్ ఫోన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వాణి శ్రీదేవి, టిడిపి నాయకులు నజీర్మ, మహేష్, సూపర్వైజర్లు విజయలక్ష్మి, మల్లీశ్వరి, శిరీష, కార్యాలయ సిబ్బంది, రాధా, బాలకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చీకటి తొలగించి కంటికి వెలుగునిచ్చి ఔదార్యం చాటిన
### కాంగ్రెస్ పార్టీ నాయకులు రఫిక్ అహ్మాద్ పటేల్..




కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని కేశంపేట మండలం సంతాపూర్ గ్రామానికి చెందిన నాగుల చంద్రయ్య అనే నిరుపేద వ్యక్తి అందత్వ సమస్యతో జీవితం చీకటిగా మారుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఫీ అహ్మద్ పటేల్ నేనున్నానంటూ ఆపన్న హస్తంతో ముందుకు వచ్చి చేయూతనిచారు. తన సొంత ఖర్చులతో కంటి వెలుగును పంచారు, హైదరాబాదులోని సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో నాగుల చంద్రయ్యకు రఫీఖ్ అహ్మద్ పటేల్ తన సొంత ఖర్చులతో కంటి ఆపరేషన్ చేయించి ఔదార్యం చాటారు ఈ సందర్భంగా నాగుల చంద్రయ్య కుటుంబ సభ్యులు ఆయనకు అభినందించి ధన్యవాదాలు తెలిపారు..

# చట్టాన్ని కఠినతరం చేయడంపట్ల వినియోగదారుడు జాగ్రత్త వహించాలి

## ప్రొఫెసర్ అనురాధ



విజయవాడ, డిసెంబర్ 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): భారతదేశంలో జాతీయ వినియోగదారుల చట్టం 1986లో అమల్లోకి తీసుకొని వచ్చారని ఎస్. వి. డి. సిద్దార్ధ లా కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. అనురాధ అన్నారు. బుధవారం శ్రీ దుర్గమల్లేశ్వర సిద్దార్ధ మహిళా కళాశాల



వాణిజ్య, మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగాజరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అప్పటినుండి మనం ప్రతి ఏటా డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. పూర్వంలో వినియోగదారులు చట్టం కఠినంగా లేకపోవడం వలన వినియోగదారుల జాగ్రత్త కానీ ప్రస్తుతం ఈ చట్టాన్ని కఠినతరం చేశారని అందువల్ల అమ్మకందారుడు జాగ్రత్తగా ఉండాలని వివరించారు. వినియోగదారుని భద్రత హక్కు సమాచార హక్కు వినతి హక్కు ఎంపిక చేసుకునే హక్కు పరిష్కార హక్కు ఉంటాయని ఈ హక్కులతో పాటు వినియోగదారుడు నిర్వహించాల్సిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని అప్పుడే హక్కులను అడిగే అవకాశం ఉంటుందని విద్యార్థులకు తెలిపారు. డిపార్ట్మెంట్ ఆఫ్ కన్జ్యూమర్ ఎఫైర్స్ మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్ ఫుడ్ మరియు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ వారు ప్రజలలో అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాల నిర్వహిస్తున్నారని తెలియజేశారు. జాతీయ వినియోగదారుని హక్కుల దినోత్సవం సందర్భంగా "అవగాహన ఉన్న వినియోగదారుడు సాధికారత కలిగిన వినియోగదారుడు" అనే అంశం మీద పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



మంథని, డిసెంబర్-24, నేటిశుభోదయ: మంథని పట్టణం లో పాడి గేదె మ ృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మంథని పట్టణానికి చెందిన రైతు మూలపురుషోత్తం రెడ్డి పాడి గేదె మేత మెస్తూ ఉండగా మంథని గోదావరి వద్ద విద్యుత్ షాక్ గురై అక్కడిక్కడే మ ృతి చెందింది.గేదె విలువ 70 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం నుండి నష్ట పరిహారం ఇప్పించాలని విద్యుత్ అధికారులను బాధితుడు కోరారు.

# నూతన సర్పంచ్ లకు,వార్డ్మెంబర్లకు సన్మానం

## కాంగ్రెస్ బలోపేతానికి కలిసి పనిచేయాలి

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 24 నేటి శుభోదయ: గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచ్లు,వార్డ్ మెంబర్లను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సన్మానించారు.నగరంలోని కంటేశ్వర్ బైపాస్లో ఉన్న నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామ సర్పంచ్ రాజేందర్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే భూపతి రెడ్డి గెలుపొందిన సర్పంచ్లు,వార్డ్ మెంబర్లకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.అలాగే జక్రాన్పల్లి,అర్గుల్ గ్రామాలకు చెందిన వార్డ్ మెంబర్లు,సిరికొండ మండలం రావుట్ల గ్రామ వార్డ్ మెంబర్లను కూడా ఎమ్మెల్యే సన్మానించారు.డిచ్పల్లి మండలం బర్ధిపూర్కు చెందిన కొంతమంది టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా,వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%ూ%గ్రామ ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత సర్పంచ్లు,వార్డ్ మెంబర్లపై ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని సూచించారు.రాబోయే ఎంపీటీసీ,జెడ్పీటీసీ,మున్సిపల్,కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని,మరో ఐదేళ్లు అధికారంలో ఉండేలా ప్రతి కార్యకర్త కష్టపడాలని అన్నారు.ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులు నిరుత్సాహపడకుండా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరగా ఉండాలని సూచించారు.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని పొందిందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని,రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.


# మాజీ సర్పంచ్ దేవునూరి రజిత-శ్రీనివాస్ కు పరామర్శ

## పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్



మంథని/రామగిరి,డిసెంబర్-24,నేటిశుభోదయ : మంథని నియోజకవర్గం రామగిరి మండలం రామయ్యపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ దేవునూరి రజిత (అత్తమ్మ) శ్రీనివాస్ తండ్రి కీర్తి శేషులు లక్ష్మయ్య ఇటీవల మ ృతి చెందగా, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పన్నూరు సర్పంచ్ చిందం మహేష్. ఈయన వెంట మాజీ ఎంపీపీ అరెల్లి కొమురక్క-కొమురయ్య, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం మురళి కృష్ణ, పన్నూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఏరావేనా అజయ్, సిద్ధం బన్నీ, సదన్, శ్రీధర్ వీణ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద అనాథ యువతుల వివాహాలకు వితరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇరువురు పేద, అనాథ వివాహాల కు గాను ఆవామే హింద్ అండ్ వెలేరే చారిటబుల్ ఫౌండేషన్ , ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఈ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మం నగరం కు చెందిన పేద , అనాథ యువతి వివాహానికి గాను మంచం , పరుపులు మొత్తం సెట్ , 25 వేల రూపాయల వ్యయంతో కూడిన దీనిని నేరుగా షాపు నుండి సంబంధిత వ్యక్తులకు అందజేశారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం పట్టణం సమీపంలో గల పెనగడప గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి గాను సుమారు పదివేల రూపాయలు విలువగల డబుల్ డోర్ బీరువాను అందజేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్పోర్ట్ ఖర్చులను కూడా ఈ రెండు సంస్థలు భరించి, లబ్ధిదారులకు వీటిని పంపిణీ చేశారు. అవామే హింద్ వెలేరే అండ్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ చేతులు మీదుగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ తో కలిపి వీటి విలువ 38 వేలకు చేరుతుందని , ఈ సంవత్సరం ( 2025 ) లో ఆవామే సంస్థ ఆధ్వర్యంలో 8 వివాహాలకు వితరణ , ఐదుగురు పేద పేషెంట్లకు ఆర్థిక సహాయం , పేద విద్యార్థుల చదువులకు కూడా విచారణ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. పెద్దలు, దాతలు ఈ విషయంలో తమ దాతృత్వ గుణాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు.

# 23.02 ఎకరాల ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాలన్ని తక్షణం అప్పగించాల్సిందే

## ఎం.పీ.జే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ డిమాండ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎం.పీ.జే జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం నగరానికి విచ్చేసిన అబ్దుల్ మజీద్ షోయబ్ను, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ - హెచ్ - 2843) జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి నేతృత్వంలో జర్నలిస్టు నాయకులు, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్యను వినతి పత్రం ద్వారా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ అంశంపై స్పందించిన అబ్దుల్ మజీద్ షోయబ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా గత ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం అర్హులైన ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన, 23.02 ఎకరాల (రెండు కుంటలు) భూమిని ఎలాంటి నిర్లక్ష్యం, కాలయాపన లేకుండా తక్షణమే జర్నలిస్టులకు అప్పగించాలని, మూవెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎం.పీ.జే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్టేట్ పాలసీ పేరుతోనూ, సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ కావాలనే కాలయాపన చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అర్హులైన జర్నలిస్టులకు న్యాయంగా రావాల్సిన ఇళ్ల స్థలాల అప్పగింత జరిగే వరకు ఎం.పీ.జే జర్నలిస్టుల పోరాటానికి పరోక్ష ఉద్యమ రూపంలో సంపూర? మద్దతు అందిస్తుందని, స్పష్టం చేశారు. అనంతరం టి.డబ్ల్యూ.జే.ఎఫ్ (హెచ్-2843) జిల్లా అధ్యక్షులు

**టి.సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ,**

సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ, సంవత్సరాల తరబడి ఇళ్ల స్థలాలను జాప్యం చేయడం శోచనీయమని తీవ్రంగా విమర్శించారు. ఇళ్ల స్థలాల విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం కారణంగా జర్నలిస్టులు, వారి కుటుంబాలు తీవ్ర మానసిక, ఆర్థిక వేదనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా టి.డబ్ల్యూ.జే.ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, హెచ్చరించారు. దీనిపై స్పందించిన ఎం.పీ.జే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్, జర్నలిస్టుల డిమాండ్ పూర్తిగా న్యాయమైనదని, ఇళ్ల స్థలాల మంజూరుకు ఎం.పీ.జే సంపూర? మద్దతు కొనసాగుతుందని మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జే.ఎఫ్ జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, నాయకులు కప్పల మధు, ఎం.పీ.జే రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాసిమ్, జిల్లా కార్యదర్శి రజబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.


# సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 24 నేటి శుభోదయ: మహిళా విద్యకు మార్గదర్శకురాలైన



సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకుంటూ ప్రసంగించారు.దేశంలో మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే



చేసిన కృషి ఎనలేనిదని అన్నారు.సమాజంలో ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొన్నప్పటికీ విద్యే మార్గమని నమ్మి మహిళల కోసం పాఠశాలలు ప్రారంభించారని గుర్తు చేశారు.ఆమె ధైర్యం,సంకల్పం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.మహిళలకు సమాన హక్కులు,సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే సమన్యాయం కోసం పోరాటం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీ రిజర్వేషన్ ద్వారా సమన్యాయం చేయాలని బీసీ రిజర్వేషన్ అమలుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని అన్నారు.బీసీలకు న్యాయం చేయడమే లక్ష్యంగా తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్నది కాంగ్రెస్ పార్టీ ప్రధాన అజెండా అని తెలిపారు.గతంలో బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిన పాలకులు ఇప్పుడు పాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల సామాజిక,ఆర్థిక అభివృద్ధికి రిజర్వేషన్లే బలమైన ఆయుధమని పేర్కొన్న ఆయన, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో కుల గణన చేపట్టి,బీసీలకు తగిన వాటా కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు.బీసీ రిజర్వేషన్ అమలుకు అవసరమైన చట్టపరమైన అడ్డంకులను తొలగించేందుకు ప్రభుత్వం అన్ని మార్గాలను పరిశీలిస్తోందన్నారు.బీసీల హక్కుల సాధనలో ఎలాంటి రాజీ ఉండదని,ఈ పోరాటంలో పార్టీ శ్రేణులు,బీసీ సంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ మాటల్లో కాదు,చేతల్లో న్యాయం చేస్తుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, మహిళా సంఘాల నాయకులు,పెద్ద సంఖ్యలో ప్రజలు



పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా,ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# డబుల్ ఇండ్ల స్థలాలు కుదరవు

## రెండు, మూడు సార్లు తీసుకుంటామంటే ఊరుకోబోం

## విచారణ తర్వాతే అధికారులు నిర్ణయం తీసుకోవాలి

## డెస్క్ జర్నలిస్టులకూ అక్రిడిటేషన్లే ఇవ్వాలి

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సమావేశం తీర్మానం

## అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి వెల్లడి

## ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక

## అధ్యక్ష, కార్యదర్శులుగా మాధవ్, మూర్తి



ఖమ్మం, నేటి శుభోదయ ::: టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా 4వ మహాసభలో మంత్రి పొంగులేటి ఇచ్చిన హామీ మేరకు 48 గంటల్లోనే అక్రిడిటేషన్ల విషయంలో జీవో జారీ చేశారని, ఇండ్ల స్థలాల విషయంలో కూడా కొత్త సంవత్సరంలో తీపి కబురు అందిస్తామని



చెప్పిన నేపథ్యంలో ఆ దిశగా కూడా నిర?యం తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. ఇండ్ల స్థలాల విషయం ప్రస్తుతం చర్చకు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ద్వారా గతంలో ఇంటిస్థలం తీసుకుని మరలా కావాలని ముందుకు వస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఇంతవరకూ ప్రభుత్వం నుంచి లబ్ధిపొందని జర్నలిస్టుల పక్షానే తాము ఉంటామని స్పష్టం చేశారు. ఖమ్మం గాంధీచౌక్ లోని ఓ హోటల్లో బుధవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఇండ్ల స్థలాలతో పాటు అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని కోరారు. డెస్క్ జర్నలిస్టులకు సైతం రిపోర్టర్లతో సమానంగా అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో కొందరు జర్నలిస్టులు ఇప్పటికే సొసైటీ, బీపీఎల్ కోటా, జీవో నెం 58, 59 ద్వారా ఇండ్ల స్థలాలు పొందారని, తిరిగివారే మళ్లీ ముందు వరుసలో ఉంటున్నారని తెలిపారు. అధికారులు పూర్తి విచారణ చేసిన తర్వాతే అర్హులను గుర్తించాలని సూచించారు. దశాబ్దాలుగా జిల్లాలో జర్నలిస్టులుగా పనిచేస్తున్న అనేకమందికి ఇప్పటికీ ప్రభుత్వం ద్వారా ఇండ్ల స్థలం రాలేదని, త్వరలో ఆ ఆశ నేరవేరనున్నదని చెప్పారు. జర్నలిస్టుల పక్షపాతిగా టీడబ్ల్యూజేఎఫ్ వారికి అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు. అదేవిధంగా టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో ఇచ్చిన హామీ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అక్రిడిటేషన్ల విషయంలో 48 గంటల్లోనే మాట నిలబెట్టుకున్నారని, వచ్చే నెలలో ఇండ్ల స్థలాల విషయంలో కూడా తీపి కబురు అందిస్తారనే ఆకాంక్షను వెలిబుచ్చారు. డెస్క్ జర్నలిస్టులను వేరుచేసి వారికి అక్రిడిటేషన్ బదులు మీడియా కార్డును ఇవ్వాలని ప్రెస్ అకాడమీ చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని కోరారు.

### ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక

సమావేశంలో భాగంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దగ్గుపాటి మాధవరావు, సెక్రటరీగా నూకల రామచంద్రమూర్తి, కోశాధికారిగా ధనాలకోట రవికుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### సీనియర్ జర్నలిస్టులకు సన్మానం

సీనియర్ జర్నలిస్టులు ప్రసేన్, పారుపల్లి కృష్ణారావు, ఫ్రీలాన్స్ జర్నలిస్టు నాదెళ్ల శ్రీనివాస్ తదితరులను జిల్లా, ఖమ్మం నియోజకవర్గ కమిటీలు సన్మానించాయి. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు దువ్వా సాగర్, సహాయ కార్యదర్శి జక్కంపూడి కృష?, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవి కిరణ్, స్టేట్ కౌన్సెల్ సభ్యులు నలుబోల మధు శ్రీ, బాలకృష?, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాజేంద్ర మూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి వీసారపు అంజయ్య, ఉపాధ్యక్షురాలు భారతి, టీబీజేఏ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, గణేష్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొత్తా యాకేష్, అయ్యప్ప, దేవేందర్, మోహన్ రావు, బంక వెంకటేశ్వర్లు, శాబాదు కరుణాకర్ రెడ్డి, పెండ్ర అంజయ్య, షేక్ అమ్జద్, యాస లక్ష్మారెడ్డి, కొత్తా సుధాకర్, మేడా సంపత్, చల్లా నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# రాజీలేని అభివృద్దే ధ్యేయం.!

## పట్టణంలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి సుడిగాలి పర్యటన

## రూ. 17. 05 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం





మాచర్ల : ఆర్ సి ఇన్చార్జి డిసెంబర్ 24 నేటి శుభోదయ: మాచర్ల నియోజకవర్గంలో రాజీ లేని అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం దూసుకుపోతుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీక ృష?దేవరాయలు చెప్పారు. బుధవారం మాచర్ల పట్టణంలో పలు అభివ ృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ లావు, స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని పిడబ్ల్యుడి కాలనీలో రూ. 1.80 కోట్లతో నూతనంగా గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం నిర్మాణానికి శంకుస్థాపన చేసి, రూ. 7.45 కోట్లతో పట్టణంలోని పలు అభివ ృద్ధి కార్యక్రమాలకి పైలాన్ ను ప్రారంభించారు. అనంతరం స్థానిక టిట్కో ఇళ్ల సముదాయం వద్ద రూ 2.80 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ కు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు, అనంతరం కొత్తపల్లి జంక్షన్ నందు రూ. 5 కోట్లతో కొత్తపల్లి - విజయపురి సౌత్ కు పోవు ప్రధాన రహదారి నూతన నిర్మాణ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రుణ గ్రహీతలకు సహకరించాలి..!

## ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి





మాచర్ల : ఆర్ సి ఇన్చార్జి డిసెంబర్ 24 నేటి శుభోదయ: బ్యాంకర్లు రుణ గ్రహీతలకు సహకరించాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలికింటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మానుకొండ కళ్యాణ మండపంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన రుణ వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన రూ. 101 కోట్లు విలువ చేసే నగదు చెక్కులను వారి చేతుల మీదగా అందజేశారు చేశారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# తప్పిపోయిన వ్యక్తిని స్వంత వారికీ అప్పగించిన అన్నం



ఖమ్మం , నేటి శుభోదయ ::: ఇక లేదు అనుకొని, ఇక తిరిగి రాడనుకొని ఆశలు వదులుకున్న వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించిన అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు. ఎన్టిఆర్ జిల్లా వత్సవాయి మండల కేంద్రంకు చెందిన తల్లితండ్రులు కనగాల కృష్ణమూర్తి, రామకోటమ్మల కుమారుడు కనగాల చలపతి రావు గతంలో లారి డ్రైవర్ గా పని చేసి అనంతరం వత్సవాయి లో పాన్ షాప్ నిర్వహించాడు. ఈ విధంగా జీవితాన్ని కొనసాగిస్తున్న చలపతిరావుకు అనారోగ్యం చేకూరడంతో మానసిక పరిస్థితి అదుపుతప్పింది. దీంతో తన పరిస్థితులను మరచిపోయి 15 సంవత్సరాల క్రితం ఇంటినుండి ఏటో వెళ్ళిపోయాడు. కుటుంబసభ్యులు చలపతిరావు కై ఎంత వేతికిన ప్రయోజనం లేకపోగా తాను ఇక లేదని కుటుంబసభ్యులు అతనిపై ఆశలు వదులుకున్నారు. అనుకోకుండా ఖమ్మం పరిసరాల్లో సరిగా స్పృహ లేని దీన పరిస్థితి లో పడియుండగా చూచిన ప్రజలు పోలీస్ వారికీ తెలపడం తో, పోలీస్ వారు ఆ వ్యక్తిని పరిశీలించి, అన్నం ఫౌండేషనకు వారికీ సమాచారం అందించారు. అందిన సమాచారంతో సంస్థ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు చలపతిరావును తీసుకుని వచ్చి క్షవరం చేయించి, వస్త్రాలు మర్చి, వైద్యులతో చికిత్స చేయించగా, మరచిపోయిన గతం గుర్తు తెచ్చుకొని తన వివరాలను తెలపడంతో చలపతిరావు ను వత్సవాయి తీసుకువెళ్లి వారి బంధువులకు అప్పగించారు. చనిపోయి ఉంటాడని కుటుంబసభ్యులతో పాటు బంధువులు, ఊరి వారు భావించారు. అలాంటి వ్యక్తి 15 సంవత్సరాల తరువాత తిరిగి రావడం వారందరికీ ఆనందాన్ని, విస్మయాన్ని గలిగించింది. ఇటీవలే తన తల్లి రామకోటమ్మ మరణించగా ఆమె చివరి కార్యక్రమం ను తన సోదరుని కుమారుడు చెన్నయ్య నిర్వహించాడు. తల్లి మరణించడంతో అక్క కామినేని చంద్రావతి, మేనల్లుడు గోపీ, చెన్నయ్యలకు చలపతిరావును అన్నం శ్రీనివాసరావు ను అభినందించారు.


# పేదల వైద్య సేవే ప్రభుత్వానికి నిజమైన సేవ ..!

## ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి



మాచర్ల : ఆర్.సి ఇన్చార్జి డిసెంబర్ 24 నేటి శుభోదయ: ప్రభుత్వ వైద్యులు పేదలకు అందించే నిజమైన వైద్య సేవే ప్రభుత్వానికి నిజమైన సేవ అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్య శాల నందు ఏర్పాటు చేసి న హాస్పిటల్ అభివృద్ధి కమిటీ కార్యక్రమానికి ఎంపీ లావు స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..., వైద్యశాల నందు వైద్యులు అంకితభావంతో పనిచేస్తూ.., రోగులకు మంచి వైద్య సేవలో అందిస్తున్నారని, అలానే కేంద్ర ప్రభుత్వం 91% మార్కులతో మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి ఎన్కాస్ అందుకోవటం గర్వకారణంగా ఉందని వారు చెప్పారు. అనంతరం పార్లమెంటు పరిధిలో 32 మంది లబ్ధిదారులకు 26 లక్షల 26 వేలు విలువచేసే ముఖ్యమంత్రి సహాయనిధి నగదు చెక్కులను వారు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





# అత్యాచారయత్నం ఘటనలో దోషులందరినీ శిక్షించాలి

## పూజ హాస్పిటల్ ను వెంటనే సీజ్ చేయాలి.

## ఆసుపత్రిలో జరిగిన చికిత్సలపై

## సమగ్ర దర్యాప్తు జరపాలి.

## దిసీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ డిమాండ్.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 24 నేటి శుభోదయ: జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడి లో గల పూజ హాస్పిటల్ లో యువతిపై అత్యాచారయత్నం చేసిన దినేష్ అతని స్నేహితులను అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని,పూజ హాస్పిటల్ లో జరిగిన చికిత్సలపై ఆస్పత్రి నిర్వాహకుడు శ్రీనివాస్ రెడ్డి కార్యకలాపాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో ఏవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ నగరంలోని ఖలీల్ వాడిలో గల పూజ హాస్పిటల్ లో నర్స్ గా పనిచేస్తున్న యువతిపై ఈనెల 22న రాత్రి రోహిత్ అనే యువకుడు అత్యాచారయత్నం చేశాడన్నారు.రోహిత్ కు అతని స్నేహితులు దినేష్,హన్మండ్లు,వాచ్ మెన్ సహకరించారన్నారు. వీరందరూ ఆసుపత్రి నిర్వాహకుడు శ్రీనివాస్ రెడ్డి అనుచరులన్నారు. అయితే రోహిత్ పై కేసు నమోదు చేసిన పోలీసులు అతనికి సహకరించిన వారిని కేసు నుంచి తప్పించారన్నారు.వెంటనే రోహిత్ అతని మిత్రులపై కేసులు నమోదు చేసి,అరెస్టు చేయాలన్నారు.పూజ హాస్పిటల్ నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డి పై అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు.గత కొన్ని నెలలుగా పూజ హాస్పిటల్ లో నిబంధనలకు విరుద్ధంగా ఆపరేషన్లు నిర్వహిస్తున్నారనే ప్రచారం ఉందన్నారు.బ్రూన హత్యలు సైతం జరిగాయని ఆరోపణలు ఉన్నాయన్నారు.గత ఐదారు నెలలుగా పూజ ఆసుపత్రిలో జరిగిన అన్ని శస్త్రచికిత్సలపై సమగ్ర దర్యాప్తు జరపాలన్నారు.తక్షణమే ఆసుపత్రిని సీజ్ చేసి,రికార్డులను స్వాధీనం చేసుకోవాలన్నారు.వైద్య విద్యను చదవకున్నా,కొద్దిమంది పార్ట్ టైం డాక్టర్లను పెట్టుకుని ఆస్పత్రులను నిర్వహిస్తున్న వారు యదేచ్ఛగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారన్నారు.వీటన్నింటిపై జిల్లా వైద్యాధికారులు స్పెషల్ డ్రైవ్ చేయాలన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంధ్యారాణి మాట్లాడుతూ సమాజంలో మహిళలకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.పని చేస్తున్న ఆసుపత్రిలో సైతం రక్షణ లేకపోవడం దారుణమన్నారు.పూజ హాస్పిటల్ లో నర్సుగా పనిచేస్తున్న యువతిపై అత్యాచారం చేసిన రోహిత్,అతనికి సహకరించిన మిత్రులను వెంటనే అరెస్టు చేయాలన్నారు.ఆడపిల్లలను గర్భంలోనే చిదిమేస్తున్న,భ్రూణ హత్యలను నివారించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భ్రూణహత్యలకు పాల్పడుతున్న పూజా హాస్పటల్ ను వెంటనే సీజ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా,పీ.డీ.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.అనిల్ కుమార్,మాస్ లైన్ నగర నాయకులు విటల్, అమూల్య,బుజ్జినాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




నేటిశుభోదయ-గోకవరం.: మండల కేంద్రమైన గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడకు శాసన సభ్యులు ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఇండియన్ నెట్ వర్క్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కె వి రావు ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ కె బాలకృష్ణ రావు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇండియన్ నెట్ వర్క్ ఫౌండేషన్ ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో ఆనందదాయకమని జ్యోతుల నెహ్రూ అన్నారు. కళాశాల అభివృద్ధికి ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి చేస్తున్న కృషిపై ఎమ్మెల్యే అభినందించారు. 843 అడుగుల ప్రహరీ గోడకు మొదటగా నిర్మాణంజరుగుతుందని, మిగిలిన ప్రభుత్వ స్థలం కు ఫెన్సింగ్ వేయడంజరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మిగిలిన ప్రభుత్వ భూమి కూడా ప్రహరి గోడకు ప్రభుత్వం నుంచి గాని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా గాని నిర్మాణంచేపడదామని నెహ్రూ తెలిపారు. అదేవిధంగా మండల టిడిపి నాయకులు దాసరి సీతారామకృష్ణ కళాశాల అభివృద్ధికి తనవంతుగా సహాయం అందిస్తానని ఎమ్మెల్యే జ్యోతుల సమక్షంలో తెలిపారు. విద్యార్థులకు అవసరాలను బట్టి సీతారామకృష్ణ సేవలను ఉపయోగించుకోవాలని కళాశాల యాజమాన్యానికి ఎమ్మెల్యే నెహ్రూతెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, గండేపల్లి మండల అధ్యక్షులు పోతుల మోహనరావు , గోకవరం మండల అధ్యక్షులు పిల్లా చంటిబాబు, సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన్న దొర, మంగ రౌతు రామకృష్ణ, మాజీ జడ్పిటిసి పాలూరి బోసిబాబు, బిజెపి మండల అధ్యక్షులు ఇనుకోటి బాపన్న దొర, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, పైలా శ్రీనివాసరావు,పోసిన ప్రసాద్ పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

## 668 మందికి రూ.6.68 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 24 నేటి శుభోదయ: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ పథకం కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం నిజామాబాద్ నగరంలోని ఖలీల్వాడి,రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మొత్తం 668 మంది లబ్ధిదారులకు రూ. 6,68,77,488/- విలువైన కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.."పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ పథక లక్ష్యం.ప్రస్తుతం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందుతోంది.తులం బంగారం అందించడం ప్రస్తుతానికి మీకు సాధ్యపడదని నాకు తెలుసు"కనీసం డబ్బులు అయినా పెంచండి అని తెలిపారు.అయినప్పటికీ,పేదల సంక్షేమానికి అన్ని విధాలుగా సహకరిస్తామని,ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మి నారాయణ,మాజీ కార్పొరేటర్లు,ఆర్డిఓ రాజేందర్,నార్త్ ఎమ్మార్వో విజయ్ కాంత్,సౌత్ ఎమ్మార్వో శ్రీధర్ సిబ్బంది,అధికారులు,లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంతరంలో నూతన పాలకవర్గం విజయోత్సవ ర్యాలీ

## హాజరైన వివిధ గ్రామాల సర్పంచులు



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండ పల్లి మండలం అంతారం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పాలకవర్గం సర్పంచ్ గా బైరపాగ జంగమ్మ, బాలస్వామి, ఉప సర్పంచ్ ఇంద్రకంటి లక్ష్మి, మల్లేష్ గౌడ్, వార్డు సభ్యులు జవాజీ రాములు,తిరుమణి శేఖర్ గౌడ్,బోరిగే కుమార్, బుడ్డ రాదా,భవాని యువరాజ్,బోరిగే మంజుల, పిట్టల శ్రీవాణి,లక్ష్మిన్ ముదిరాజ్ గ్రామంలో విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తలకొండపల్లి,కటికల శేఖర్,జూలపల్లి,శేఖర్ యాదవ్, రాంపూర్,శ్రీశైలం యాదవ్, మాజీ సర్పంచులు,వివిధ గ్రామాల సర్పంచులు హాజరై నూతన పాలకవర్గం సభ్యులను అభినందించడం జరిగింది.అనంతరం గ్రామస్తులందరికీ భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. పాలకవర్గం సభ్యులు గ్రామ పెద్దలు యువకులు,మహిళలు,ఆటపాటలతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఇంటీరియల్ డిజైన్ అవార్డు గ్రహీత పద్మజ సింగ్.

## హై బిజ్ టీవీ అధినేత రాజా గోపాల్ రెడ్డి చేతుల మీదుగా.



హైదరాబాద్ (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 24: హైటెక్ సిటీ నోవోటల్ హెూటల్ లో హైబీజ్ టీవీ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉత్తమ పారిశ్రామికవేత్తల అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఉత్తమ ఇంటీరియర్ డిజైనర్ విభాగం తరపున ప్రముఖ పారిశ్రామికవేత ది లోటస్ స్టూడియో అధినేత్రి పద్మజ సింగ్ హై బిజ్ టివి అధినేత రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఇంటీరియల్ డిజైన్ అవార్డు అందుకున్నారు. గత 22 సంవత్సరాలుగా తమ కంపెనీ అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడంతో తమ మీద మరింత బాధ్యత పెరిగిందని పద్మజ సింగ్ తెలిపారు. అపార్ట్మెంట్ విల్లాస్ ఆఫీస్ , హాస్పిటల్, జువెల్లరీ షోరూం ,ఫామ్ హౌస్ లో ప్రత్యేకంగా పర్నిచర్ విభాగాలలో ది లోటస్ స్టూడియో సేవలను హైదరాబాదులో మరిన్ని బ్రాంచ్ లను త్వరలో ప్రారంభం చేస్తామన్నారు. అవార్డు వచ్చిన సందర్భంగా రాజ్ సింగ్ గౌతమ్, మానస పుష్ప గుచ్చం ఇచ్చి అభినందించారు.



# కూటమి నాయకుల, కార్యకర్తల సమావేశం

## కష్టపడి పని చేద్దాం- ప్రజల మన్నన అందుకుందాం :

## సమావేశంలో మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ



యాడికి డిసెంబర్ 24 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రమైన యాడికి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టి.డి.పి.జనసేన, బి.జె.పి. మండల కన్వీనర్ల ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తల సమావేశం తె.దే.పా. కార్యాలయంలో నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన సమస్యలైన డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుద్ధ కార్మికులు ప్రతిరోజు ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరించే విధంగా ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని, కావున పట్టణంలోని ప్రజలందరూ సహకరించాలని, తెలిపారు. కొన్ని ప్రధాన వీధులలో నీటి సమస్య అధికంగా ఉందని కొంతమంది కార్యకర్తలు టి.డి.పి. కన్వీనర్ కు తెలపగా త్వరలోనే నీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్ మాట్లాడుతూ, మండల స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలు మన మండలంలోని పరిష్కరించుకోవాలని తెలిపారు. భా.జ.పా. మండల కన్వీనర్ వద్ది రాజశేఖర్ మాట్లాడుతూ ప్రధాన వీధులలో చెత్త ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని దానిని పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు టి.డి.పి.నాయకులు, కార్యకర్తలు కొన్ని విలువైన సూచనలు కూటమినేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, విశ్వనాధ్, మధురాజు, బొట్టు శేఖర్, రూపునేని రాజశేఖర్, మైనార్టీ అధ్యక్షుడు సుబహాన్, గండికోట లక్ష్మణ్, తాంద్ర విక్రమ్, పలువురు స్టోర్ డీలర్లు, తదితర టి.డి.పి.నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వసలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్,పిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 24 నేటి శుభోదయ: నిజామాబాద్ నగరం ఖలీల్ వాడిలో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో బుధవారం కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ,పిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ....ప్రభుత్వం అప్పుల కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవడానికి ఎంతో ప్రయత్నం చేస్తుందని,ఈరోజు షాది ముబారక్ 481లబ్ధిదారులకు 4 కోట్ల 81 లక్షల 55వేల 796 రూపాయలు,కళ్యాణ లక్ష్మి 187 లబ్ధిదారులకు 1కోటి 87లక్షల 21 వేయి 692 రూపాయలు దాదాపు 8 కోట్ల వరకు పంచడం జరిగింది.ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులలో ఉన్న ఇచ్చిన మాట ప్రకారం పథకాలన్నీ అమలు చేస్తున్నాం.500 కు సిలిండర్,200 యూనిట్ల విద్యుత్ ఉచితం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఇంద్రమ్మ ఇల్లు,రైతు రుణమాఫీ,రైతు భరోసా,యువతకు ఉద్యోగాలు,సన్న బియ్యం పథకాలు అమలు చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ,ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్,నూడా చైర్మన్ కేశ వేణు,మాజీ కార్పొరేటర్లు,నాయకులు,లబ్ధిదారులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో బోర్డు ఏర్పాటు

**మంచాల మండలం ఆగపల్లి 191 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వెంచర్.**



**రోడ్డు వేసినా చోద్యం చూస్తున్న అధికారులు.**

**ఎట్టకేలకు కదిలిన యంత్రాంగం**

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 24: మంచాల మండలం ఆగపల్లి గ్రామం సర్వేనెంబర్ 191 లోగల ప్రభుత్వ భూమిలో ఓ ప్రైవేట్ వెంచర్ యజమానులు కొంత భూమిని ఆక్రమించి రోడ్డు వేసే ప్రయత్నంలో



భాగంగా గత సంవత్సరంలో మంచాల మండల రెవెన్యూ సిబ్బంది స్థానికుల సమాచారం మేరకు అక్కడ ప్రభుత్వ స్థలం కబ్జా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపే సూచిక బోర్డు పెట్టారు.కొద్దిరోజుల తర్వాత అక్కడినుండి ఆ బోర్డును గుర్తుతెలియని వ్యక్తులు తీసేసినట్లు రెవెన్యూ సిబ్బంది తెలుసుకున్నారు.బోర్డు ఏర్పాటుచేసిన స్థలంలో రోడ్డు పనులు కూడా పూర్తయ్యాయని గమనించిన అధికారులు ఎట్టకేలకు కళ్ళు తెరుచుకుని బుధవారం కొత్త బోర్డును ఏర్పాటు చేశారు.వెంచర్ యజమానులపై,రెవెన్యూ పనితీరుపై పలుమార్లు స్థానికులు కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

# రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న యాడికి మండలం విద్యార్థిని

**సైన్స్ ఫెయిర్ లో రాష్ట్ర స్థాయి దాటి జాతీయ స్థాయికి ఎంపిక**





యాడికి డిసెంబర్ 24 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలం పరిధి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనఉప్పలపాడు గ్రామంలో నీ ఎనిమిదో తరగతి విద్యార్థిని కుమారి సుహాసిని బుధవారం రాష్ట్ర స్థాయిలో విజయవాడ యందు జరుగుతున్న సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె, చిన్న పెద్దన్న మరియు గైడ్ టీచర్ వై. ఆర్. కృపావతి మరియు సహచర ఉపాధ్యాయులు అరుణకుమారి, విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచము లో ప్రతి రోజు రోడ్డు ప్రమాదంలో అనేక వేల మంది చనిపోతూ చనిపోవడం, ప్రమాదము ల కి గురి ఐ తీవ్రంగా గాయపడి వికలాంగుల గా తయారు అవుతున్నారు. ఈ విషయాన్ని దృష్టి లో పెట్టుకొని ఆధునిక ప్రపంచంలో నూతన టెక్నాలజీ తో పగలు, రాత్రి పూట ఎటువంటి వాహనాలు లలో ఐన






ప్రయాణం చేసే వారు ఈ విద్యార్థిని తయారు చేసిన ఇంటెలిజెన్స్ స్మార్ట్ సన్ గ్లాస్ పెట్టుకుని డ్రైవింగ్ చేసేటప్పుడు డ్రైవరు పొరపాటు న నిద్ర పోయి కళ్ళు మూత వేస్తే వెంటనే సైరన్ మోగే విధంగా రూపొందించారు. మా పాఠశాల నుంచి మొదటి సారి గా రాష్ట్ర స్థాయికి సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్న విద్యార్థిని సుహాసిని మరియు గైడ్ టీచర్ మరియు సహచర ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె చిన్న పెద్దన్న,ఈ అమ్మాయి జాతీయ స్థాయి కి ఎన్నికైనందుకు పాఠశాల ఉపాధ్యాయులు కి పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు రవీంద్ర అభినందనలు తెలిపారు మరియు ఇతర ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజలు,విద్యా కమిటీ సభ్యులు అందరూ అభినందనలు తెలిపారు..

## కుకునూరుపల్లి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షునిగా భద్రప్ప ఎన్నిక



గజ్వేల్ నియోజకవర్గం, 24 డిసెంబరు 2025(నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల సర్పంచ్ ఫోరం నూతన అధ్యక్షునిగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తిప్పారం గ్రామ సర్పంచ్ భద్రప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని సర్పంచులందరూ కలిసి భద్రప్పను తమ అధ్యక్షునిగా ఎన్నుకుంటూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన అనంతరం భద్రప్ప మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి, అలాగే మండలంలోని తోటి సర్పంచులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి, సర్పంచుల సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ, అధికారుల సమన్వయంతో కుకునూర్ పల్లి మండలాన్ని జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని భద్రప్పను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కుకునూరుపల్లి మండలం సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు మల్లం కనకవ్వ ఐలయ్య, కన్యమైన సంపత్, ప్రధాన కార్యదర్శి బూడిద రమేష్ గౌడ్, కార్యదర్శి దమ్మక్కపల్లి కరుణాకర్, క్యాషియర్ బురుగు మధుమోహన్, కార్యదర్శి తూం శ్రీకాంత్, సలహాదారులు సోమీ రేణుక భగవంతు, ప్రచార కార్యదర్శి సున్నం సుదర్శన్, కార్యవర్గ సభ్యులుగా రెడ్డమైన రాధిక, బచ్చలి శ్రీలత మహిపాల్, పిట్ల మంజుల రాములు దబ్బుట భాస్కర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, మాజీ ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోలా సద్గుణ రవి, సీనియర్ నాయకులు లక్ష్మణ్ రాజు, మాజీ సర్పంచ్ కనకయ్య, కోల శ్రీనివాస్,ఉప సర్పంచ్ నాగరాజు, ఉప సర్పంచ్లు నాయకులు అహ్మద్, గణేష్, స్వామి కరుణాకర్, చరణ్ తదితరులున్నారు.

# 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి అందజేత

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**




మంథని,డిసెంబర్-24 నేటి శుభోదయ: మంథని మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన పోలం మల్లేష్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2,50,000 వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. చికిత్స కోసం 2,50,000 వేల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు : కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 24 నేటి శుభోదయ: క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.యేసుక్రీస్తు జన్మించిన ఈ శుభ దినానఅందరికీశాంతి,సౌభాగ్యాలు చేకూరాలని ఆకాంక్షించారు.ఈ క్రిస్మస్ వేడుక ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం నింపాలని,ఇంటింటా ఆనందపు కాంతులు వెల్లివిరియాలని,అన్ని రంగాలలో నిజామాబాద్ జిల్లా మరింత ప్రగతిని సాధించాలని అభిలషించారు.

# గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు క్రియాశీలక పాత్ర పోషించాలి

**విధులు,బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించాలి**

**అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తే చర్యలు తప్పవు**

**సమీక్షా సమావేశంలో**

**ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

**లాంగ్ స్టాండింగ్ లో ఉన్న వారికి స్థానచలనం కల్పించాలని అధికారులకు ఆదేశం**

**పాల్గొన్న కలెక్టర్,సబ్ కలెక్టర్**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 24 నేటి శుభోదయ: పల్లెల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు క్రియాశీలక పాత్ర పోషించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు,బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి సూచించారు.బోధన్ పట్టణంలోని లయన్స్ భవన్ లో బుధవారం బోధన్ నియోజకవర్గ స్థాయి పంచాయతీ



కార్యదర్శుల పనితీరు,విధులు,బాధ్యతల నిర్వహణపై సమీక్షా సమావేశం జరిగింది.ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. పల్లెల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పల్లెల ప్రగతి కోసం పంచాయతీ కార్యదర్శులు అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు.అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, గ్రామ పంచాయతీకి సరిపడా నిధులు సమకూర్చుకున్నప్పుడే ప్రజలకు ఉపయుక్తంగా ఉండేలా మౌలిక సదుపాయాలు,అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు.సుదీర్ఘ కాలం నుంచి పన్నులు చెల్లించని వారికి నోటీసులు జారీ చేసి,నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.మార్చి నెలాఖరు నాటికి అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో నూటికి నూరు శాతం పన్ను వసూళ్లు జరగాలని అన్నారు.పన్ను వసూళ్లలో వెనుకబడి ఉన్న గ్రామ పంచాయతీల కార్యదర్శులకు నోటీసులు జారీ చేసి వివరణ కోరాలని డీ.పీ.ఓ ను ఆదేశించారు.సుదీర్ఘ కాలం నుంచి ఒకేచోట విధులు నిర్వర్తిస్తున్న వారికి స్థాన చలనాలు కల్పిస్తూ,పారదర్శకంగా బదిలీలు చేపట్టాలని సూచించారు.పనితీరు సక్రమంగా లేని వారిని ఎంతమాత్రం ఉపేక్షించకూడదని అన్నారు.స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతంగా,బాధ్యతాయుతంగా సేవలు అందించాలని సూచించారు.ప్రతి పల్లెలో స్పష్టమైన మార్పు కనిపించేలా కార్యదర్శులు పని చేయాలన్నారు.ప్రజలకు కనీస మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు.ముఖ్యంగా వీధి దీపాలు,పారిశుధ్య నిర్వహణ,తాగునీటి సరఫరా,మురుగు కాల్వలు క్రమం తప్పకుండా శుభ్రం చేయించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.గ్రామాల్లో పరిశుభ్రతతో కూడిన ఆహ్లాదకర వాతావరణం నెలకొనేలా పచ్చదనాన్ని పెంపొందించాలని,ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు.క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ,అందరితో సమన్వయాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చొరవ చూపాలని,పల్లెల సమగ్ర అభివృద్ధికి నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించుకుని తదనుగుణంగా కార్యాచరణతో ముందుకెళ్లాలని మార్గనిర్దేశం చేశారు.సకాలంలో అనుమతులు మంజూరు చేస్తూ,ఆదాయ వనరుల పెంపుపై దృష్టి సారించాలని సూచించారు.కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ..సమీక్షా సమావేశానికి గైర్హాజర్ అయిన కార్యదర్శుల గురించి వాకబు చేశారు.ముందస్తు అనుమతి తీసుకోకుండా సమీక్షకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని డీపీఓ ను ఆదేశించారు.ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు వంద శాతం పన్ను వసూళ్లు జరగాలని స్పష్టం చేశారు.పన్ను వసూళ్ల వివరాలను వెంటదివెంట ఆన్లైన్లో పొందుపర్చాలని అన్నారు.పన్ను వసూళ్ల ప్రగతిని తాను స్వయంగా సమీక్షిస్తానని,నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.సమీక్షా సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,బోధన్ డీఎల్పీఓ నాగరాజు,ఆయా మండలాల ఎంపీడీఓలు,ఎంపీఓలు,పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.



# దళారీ వ్యవస్థకు అంతం రైతు-కూలీకి నేరుగా న్యాయం


**బండారు దత్తాత్రేయ హర్యానా మాజీ గవర్నర్**

**నాయకులుగా ఎదగాలంటే డబ్బులు కాదు - కష్టాల్లో ప్రజలను ఆదుకోవాలి**

**ఐక్యతతోనే హక్కులు సాధ్యం : బింగి స్వామి (కురుమ కెఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు)**



గజ్వేల్ నియోజకవర్గం, 24 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో కురుమ రిజర్వేషన్ రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి ఆధ్వర్యంలో కురుమ సంఘ నాయకులు, ప్రతినిధులకు సన్మాన కార్యక్రమాన్ని కురుమ రిజర్వేషన్ పోరాట సమితి ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి హర్యానా మాజీ గవర్నర్, సీనియర్ బీజేపీ నాయకులు బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ బీజేపీ నుంచి నూతనంగా ఎన్నికైన 55 మంది సర్పంచులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర



మోడీ నాయకత్వంలో జాతీయవాద భావజాలం తెలంగాణలో గ్రామగ్రామాన విస్తరిస్తోందని, జాతీయవాదమే దేశానికి అతిపెద్ద బలమైన శక్తి అని స్పష్టం చేశారు. పార్లమెంటులో తీసుకొచ్చిన కొత్త ఉపాధి హామీ చట్టం రైతులు, రైతు కూలీలకు గణనీయమైన లాభాలు చేకూర్చేలా ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల కాలంలో దళారీ వ్యవస్థకు ప్రాధాన్యత ఇచ్చి రైతులను నగదు పంపిణీతో మభ్యపెట్టారని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వంలో రైతులకు, రైతు కూలీలకు అందాల్సిన ఆర్థిక సహాయం నేరుగా వారి వారి బ్యాంకు ఖాతాల్లోకే జమ అవుతుందని తెలిపారు. ఈ కొత్త చట్టంలో దళారీ వ్యవస్థకు, అవినీతికి ఎలాంటి చోటు లేదని ఖరాఖండీగా చెప్పారు. నాయకుడు కావాలంటే డబ్బు అవసరం లేదని, ప్రేమ%-%ఆప్యాయతతో ప్రజలతో మమేకమై ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకుంటే అదే నిజమైన నాయకత్వానికి ప్రమాణమని సూచించారు. రైతు వేరు కాదు, రైతు కూలీ వేరు కాదు, ఇద్దరూ ఒకే కుటుంబం అన్న భావనతోనే కేంద్ర ప్రభుత్వం విధానాలు అమలు చేస్తోందని తెలిపారు. దేశభక్తి భావనతో యువత పెద్ద సంఖ్యలో బీజేపీలోకి వస్తుండటం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, కురుమ కులంలో పుట్టి జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తూ గవర్నర్ స్థాయి వరకు ఎదిగిన బండారు దత్తాత్రేయ అడుగుజాడల్లోనే నేడు కురుమలు నడుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, కప్పర ప్రసాదరావు, ఎల్లు రామ్ రెడ్డి, మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కురుమ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులతో పాటు కొత్తపల్లి నూతన సర్పంచ్ శ్యామల మల్లేశం కురుమ, ఉప సర్పంచ్ కొమురయ్య కురుమ, వార్డు సభ్యులు సురేష్, కుమార్ కురుమ, పుల్ల బీరయ్య, పులి బాలచంద్రం, మాజీ సర్పంచులు ఐలయ్య, రాములు, బొమ్మ బాలయ్య, సంగేపు అనిల్, గుంటి రాజు తదితర కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టైరు పేలి కారు ఢీ.. ఇద్దరు యువకులు మృతి

**పులిగడ్డ పంచాయతీ సిబ్బంది భాగ్యరాజు, రాఘవ మృతి**

**శోకసంద్రంలో పులిగడ్డ**

**సంతాపం తెలిపిన పులిగడ్డ సర్పంచ్ విజయకుమార్, సిబ్బంది**



మృతులు భాగ్యరాజు, రాఘవ

అవనిగడ్డ, డిసెంబర్ 24 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ): కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం మాజేరు గ్రామ సమీపం లోని మచిలీపట్నం జాతీయ రహ దారిపై మంగళవారం జరిగిన ఈ రోడ్డు ప్రమాదం రెండు ఇళ్లల్లో విషాదాన్ని మిగిల్చింది. పులిగడ్డ పంచాయతీలో ఔట్సోర్సింగ్ విధానంలో అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్న సిరివెళ్ల భాగ్యరాజు(24), చెన్ను రాఘవ (25)లు ఒకే ద్విచక్ర వాహనంపై కార్యాలయం పనుల నిమిత్తం మచిలీపట్నం డీపీవో కార్యాలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసు కుంది.వీరిలో సిరివెళ్ల భాగ్యరాజుది కోడూరు మండలం పిట్టలంక కాగా, చెన్ను రాఘవది అవనిగడ్డ మండలం పులిగడ్డ గ్రామం. గుడివాడకు చెందిన లోకేశ్వర్ తన కుటుంబంతో కలసి మోపిదేవి శ్రీసు బ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని మోపిదేవి నుంచి మచిలీపట్నం జాతీయ రహదారిలో వెళ్తుండగా మాజేరు చెక్పోస్టు వద్ద కారు టైరు పేలిపోవడంతో అదుపు తప్పి పక్కదారిలో ఎదురుగా వస్తున్న యువకుల ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ఇద్దరూ రోడ్డు మార్జిన్ కు ఉన్న ఇనుప బారికేడ్లను ఢీకొని చెల్లాచెదురుగా పడిపోయారు. భాగ్యరాజు అక్కడికక్కడే మృతి చెందగా, రాఘవకు తీవ్ర గాయాలయ్యాయి. రాఘవ కుడిచేయి పూర్తిగా కోసుకుపోవడంతో రక్త స్రావమై పరిస్థితి విషమించింది. మెరుగైన వైద్యచికిత్స కోసం విజయవాడ ప్రభుత్వా సుపత్రికి తరలిస్తుండగా రాఘవ కూడా మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఉద్యోగ విధుల్లో భాగంగా రహదారి ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుటుంబాలకు దిక్కెవరంటూ బంధువులు కన్నీరు మున్నీరవుతున్నారు. పిట్టల్లంకకు చెందిన భాగ్యరాజుకు ఈ ఏడాది అక్టోబర్లోనే వివాహం జరిగింది. కొత్త జీవితం మొదలవుతుందనుకున్న సమయంలోనే అతడు ప్రాణాలు కోల్పోవడంతో భార్యతోపాటు కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. పులిగడ్డకు చెందిన చెన్ను రాఘవకు గత ఏడాది వివాహం కాగా భార్య గాయత్రి నాలుగు నెలల గర్భిణీ అని బంధువులు తెలిపారు. సంఘటన స్థలాన్ని చల్లపల్లి ఎస్సై కె.వై.దాస్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పులిగడ్డ పంచాయతీ సిబ్బంది రోడ్డుప్రమాదంలో మృతి షాక్ కు గురైన సర్పంచ్ విజయకుమార్

పులిగడ్డ పంచాయతీలో పనిచేస్తున్న భాగ్యరాజు, రాఘవాలు ఆఫీస్ పనిమీద డి. పి. ఓ కార్యాలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన ప్రమాదంలో మృతి చెందారని సమాచారం అందడంతో షాక్ కు గురయ్యానని పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్ అన్నారు. పంచాయితీ అభివృద్ధి పనుల్లో చురుగ్గా పాల్గొనే వారని అటువంటి యువకులు ఇద్దరు మృతి చెందడం బాధాకరంగా ఉందన్నారు. ప్రమాద విషయం తెలియగానే సిబ్బంది తొ కలిసి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాఘవ కుటుంబ సభ్యులు రాఘవ నేత్రలను ఎల్. వి. ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేసినట్టు చెప్పారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన కొమురవెల్లి డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ

### స్థానికఅంగడి పేట హనుమాన్ దేవాలయం లో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ పంపిణీ



గజ్వేల్ నియోజకవర్గం, 24 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని హనుమాన్ దేవాలయంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలందరికీ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే ఏడాది అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని, నంగునూరరి సత్యనారాయణ తెలిపారు, ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఈ కార్యక్రమం లో వాసవి సేవ సమితి సభ్యులు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు




వైరా నేటి శుభోదయ : మానవులు చేసిన పాపాలను క్షమించడానికి భూమి మీద అవతరించిన శాఖ పురుషుడు యేసుక్రీస్తు అని న్యూ లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు అన్నారు వైరాలోని న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలల్లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా



నిర్వహించారు యేసుక్రీస్తు జన్మించినటువంటి పశువుల పాకను ఏర్పాటు చేసి బాల యేసు అందులో కూర్చోబెట్టారు సెమీ క్రిస్మస్ వేడుకలు భాగంగా విద్యార్థులు యేసుక్రీస్తు స్మరిస్తూ పాటల పాడి నృత్యాలు ప్రదర్శించారు అనంతరం ఈ సందర్భంగా శాంతా క్లాజ్ ప్రధానాకర్షణంగా నిలిచింది అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు కుర్ర సుమన్ మాట్లాడుతూ డిసెంబర్ 25 క్రీస్తు పుట్టిన రోజున పురస్కరించుకొని మనం క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకుంటున్నామని చెప్పారు క్రిస్మస్ పండుగ శాంతి సంతోషం త్యాగానికి ప్రతీక గా నిలుస్తుందని సాటి మనిషి పై దయా కరుణ జాలి కలిగి ఉంటూ మన జీవనాన్ని కొనసాగించాలన్నారు ఆయన చూపించిన మార్గంలో ప్రజలు నడుస్తూ ఆదర్శంగా జీవించాలని హితువు పలికారు ప్రతి విద్యార్థి కూడా సాటివారిపై మానవత్వాన్ని ప్రదర్శించాలని సూచించారు

## ముదిరాజ్ బిడ్డ పిట్టల శ్రీవాణి లక్ష్మణ్ సన్మానం



నేటిశుభోదయ తలకొండపల్లి : తలకొండపల్లి మండలం అంతారం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ బైరపాక జంగమ్మ బాలస్వామి భారీ మెజార్టీతో గెలవడం జరిగింది.సర్పంచ్ గెలుపులో గ్రామంలోని ముదిరాజ్ సంఘం నాయకుల మద్దతుతో సర్పంచి గెలుపులో భాగస్తులుగా గ్రామంలోని ముదిరాజుల సహకరించడం జరిగిందని ముదిరాజ్ సంఘం పెద్దలు తెలిపారు.అదేవిధంగా 6వ వార్డు మెంబర్ బీసీ లేడీ వచ్చింది.ముదిరాజ్ సంఘం తరఫున ముదిరాజు మహిళ పిట్టల శ్రీవాణి లక్ష్మణ్ ని గెలిపించుకోవడం జరిగింది. ముదిరాజ్ బిడ్డ అయినా మహిళ పిట్టల శ్రీవాణి లక్ష్మణ్ ని శాలువలతో ఘనంగా ముదిరాజు పెద్దలు సన్మానించడం జరిగింది.

## న్యూట్రిషన్ రైస్ మిల్లును తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 24 నేటి శుభోదయ: జిల్లా కేంద్రానికి సమీపంలో ఖానాపూర్ శివారులో కొనసాగుతున్న కేసీపీ న్యూట్రిషన్ రైస్ మిల్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోషకాలతో కూడిన ఫోర్టిఫైడ్ కెర్నెల్ రైస్ ను ఉత్పత్తి చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో



పరిశీలించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ప్రతీ నెల రేషన్ దుకాణాల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ప్రతీ నెల అందిస్తున్న సన్న బియ్యంలో పోషకాల కోసం ఈ పోర్టిఫైడ్ రైస్ ను మిళితం చేసి రేషన్ బియ్యం పంపిణీ చేస్తారు.ఈ నేపథ్యంలో పోర్టిఫైడ్ రైస్ ను నిబంధనలకు అనుగుణంగా పూర్తి నాణ్యతతో తయారు చేస్తున్నారా లేదా అని కలెక్టర్ నిశిత పరిశీలన జరిపారు.దీని తయారీ విధానాన్ని గమనించి,మిల్లు నిర్వాహకుడు కాపర్తి శ్రవణ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్నందున తగిన పరిమాణంలో పోషకాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కలెక్టర్ వెంట సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి**

**సర్పంచ్ కొమ్ము కృష్ణ,ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్,వార్డ్ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు**

**నా గెలుపులో కీలక పాత్ర పోషించిన చంద్రపాల్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు**

**నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ**




షాద్నగర్ నియోజక వర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 24 : షాద్నగర్ నియోజకవర్గం లోని పాలు గ్రామాలలో అభివృద్ధి పథకాలలో సర్పంచ్ల పాత్ర కీలకంగా ఉంటుందని మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం నందిగామ మండలంలోని మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన నూతనంగా గెలుపొందిన సర్పంచ్ కొమ్ము కృష్ణ,ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్,వార్డ్ సభ్యులను తన అనుచరులతో కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చంద్రపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధికి రాజకీయాలతీతంగా ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము కృష్ణ మాట్లాడుతూ.. నా గెలుపులో కీలక పాత్ర పోషించిన చంద్రపాల్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ,నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బైండోవర్ ను ఉల్లంఘించిన రౌడీషీటర్ అరెస్ట్

**జైలుకు తరలించిన బాలానగర్ డీసీపీ**

**కఠిన చర్యలు కొనసాగుతాయని డీసీపీ హెచ్చరికబీ అభినందించిన సైబరాబాద్ సీపీ**

నేటి శుభోదయ ప్రతినిధి బాలనగర్: బైండోవర్ షరతులను ఉల్లంఘించిన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరుమోసిన రౌడీషీటర్ తెల్పిటియా అర్జున్ సింగ్ అలియాస్ జోగి (24)ను స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కమ్ డీసీపీ బాలానగర్ సురేష్ కుమార్ రిమాండ్‌కు తరలించాలని ఆదేశించారు. రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపుతున్న బాలానగర్ డీసీపీ చర్యలను సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి అభినందించారు. బాలానగర్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... బాలానగర్‌లోని సిక్కు బస్తీ నివాసి, ఫ్యాబ్రికేషన్ వర్కర్ అయిన అర్జున్ సింగ్‌పై పలు నేరారోపణలు ఉన్నాయి. అతని నేర చరిత్రను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో నేరాలకు పాల్పడకుండా ఉండేందుకు గాను, ఈ ఏడాది జూలై 7, 2025న ఒక సంవత్సరం కాలానికి ఎం.సి నెం. 42/2025 ప్రకారం అతనికి బైండోవర్ విధించారు. అయితే, బైండోవర్ అమలులోకి వచ్చిన రోజునే అర్జున్ సింగ్ మళ్లీ నేర కార్యకలాపాలలో పాల్గొన్నట్లు



ఆరోపణలు వచ్చాయి. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా ప్రయత్నం కేసులో ఇతడు ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఈ చర్య అతని బాండ్ షరతులను తీవ్రంగా ఉల్లంఘించినట్లుగా పరిగణించిన బాలానగర్ పోలీసులు, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కమ్ డీసీపీ సురేష్ కుమార్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఉల్లంఘన తీవ్రత దృష్ట్యా, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ బుధవారం, డిసెంబర్ 24, 2025న సంచలన నిర్ణయం తీసుకున్నారు. అర్జున్ సింగ్‌ను మిగిలిన బాండ్‌ఓవర్ కాలం అంటే జూలై 6, 2026 వరకు రిమాండ్‌కు తరలించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కఠిన చర్యలపై సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, డీసీపీ సురేష్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ, "రౌడీషీటర్లపై కఠిన చర్యలు కొనసాగుతాయన్నారు. బాండ్‌ఓవర్ అయిన నేరస్థులు ఎవరైనా షరతులను ఉల్లంఘిస్తే, మిగిలిన కాలానికి తప్పనిసరిగా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే వారి పట్ల ఉదారత చూపించబడదు" అని గట్టిగా హెచ్చరించారు.

## తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 24 నేటి శుభోదయ: జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ సమావేశం బుధవారం సాయంత్రం జిల్లా అధ్యక్షులు గన్ పూర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,ఐదవ అంతస్తులో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సభ్యత్వము,యూనియన్ బలోపేతం,2026 నూతన సంవత్సర క్యాలెండర్,నూతన జిల్లా కమిటీ ఎన్నిక,ఉద్యోగుల సమస్యలు,భవిష్యత్తు కార్యక్రమాలు,ఇతర విషయాలపై చర్చించడం జరిగింది.ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల్లో ప్రధానంగా క్షేత్రస్థాయిలో సంచరించే ఉద్యోగులకు ఆన్లైన్ అటెండెన్స్ ద్వారా ఇబ్బందులు ఎదురవుతున్నాయని,సుమారు 30 సంవత్సరాల నుండి ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న వారికి ఇంకా పదోన్నతులు లభించడం లేదని,సీనియర్ అయ్యుండి ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తూ ఎల్ హెచ్ వి శిక్షణ పొందలేదని యాన్యువల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ నిలిపివేయడం సరికాదని ఈ సందర్భంగా చర్చించడం జరిగింది.ఈ సమస్యలన్నింటిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది -ఎన్.వెంకటేశ్వర్లు(జిల్లా అధ్యక్షులు),ఏ.యాదమ్మ (జిల్లా అసోసియేట్ అధ్యక్షులు),జిల్లా ఉపాధ్యక్షులుగా వి.ప్రవీణ్ రెడ్డి,బి.బేబీ రాణి,ఎం.రవి గౌడ్,సంయుక్త కార్యదర్శులుగా ఎం.గంగామణి,పి.మండోదరి. ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా జి.వి.మల్లేశ్వరి,సోలోమోన్ రాజ్,ఎస్.స్వామి,జి.సురేష్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎస్.శ్యామల,జి.విజయ,ఈ.సుధాకర్, టి.రమేష్, డి.మధుసూదన్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎన్నికైన జిల్లా నూతన కమిటీ ఉద్యోగుల సమస్యల పట్ల స్పందిస్తూ ఉద్యోగుల సంక్షేమంపై పాటుపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం పుణ్యకార్యం

**కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజశ్వర్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 24 : అయ్యప్ప స్వాములకు అన్నదానం పుణ్యకార్యమని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజశ్వర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ మారుతి హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజశ్వర్ అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసే అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కౌన్సిలర్ నరసింహ గౌడ్ స్వామి,నరసింహ గౌడ్ స్వామి,విష్ణుమూర్తి స్వామి,శేఖర్ స్వామి,వంశీ స్వామి,శ్రీకాంత్ స్వామి,అయ్యప్ప స్వాములు, సాకలి రాజు, తదితరులు పాల్గొన్నారు.


## యశోద ఆస్పత్రిలో సంగయ్య స్వామి నీ పరామర్శించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 24 డిసెంబర్ : వికారాబాద్ జిల్లా కోటపల్లి మండలంలో ఇటీవల జరిగిన దాడిలో తీవ్ర గాయాలపాలై హైదరాబాదులోని యశోదా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సర్పంచ్ భర్త సంగయ్య స్వామిని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎంపీ, ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంగయ్య స్వామి కుటుంబానికి ధైర్యం చెప్పిన ఆయన, ఈ ఘటనలో పాలుపంచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇప్పటివరకు రిమాండ్‌కు వెళ్లిన నిందితులపై నిష్పక్షపాతంగా, దర్యాప్తు పూర్తి చేసి, చట్టప్రకారం ఛార్జ్‌షీట్లు వేయాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిడికీ లోనవకుండా న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. ఇటువంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడిన గుండాలను కాపాడే ప్రయత్నం ఎవరూ చేయకూడదని హెచ్చరిస్తూ, బాధిత కుటుంబానికి తాను వ్యక్తిగతంగా అండగా ఉంటానని, అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కుటుంబానికి సంపూర్ణ మద్దతుగా ఉంటారని భరోసా ఇచ్చారు. తమ గ్రామాన్ని భయపెడుతూ గూండా రాజకీయాలు నడిపించాలనే ప్రతిఒక్కరు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని, కోటపల్లి ప్రజలు గుండాలకు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు ఈ విషయాన్ని తాను పార్లమెంటు స్థాయిలో ప్రస్తావించేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

## పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ను సన్మానించిన

**కొత్తూరు చైతన్య యువజన సంఘం నాయకులూ**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 24 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఎర్రోళ్ల జగన్ ను కొత్తూరు చైతన్య యువజన సంఘం నాయకులు తుప్పర రమేష్,కర్రోల లక్ష్మయ్య, జోగు బాలరాజ్,తుప్పర గణేష్, తుప్పర శంకర్,మల్లేష్,జోగు అంజయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గెలుపే లక్ష్యం కాదు గ్రామంలో ఎలాంటి సమస్యలు దృష్టికి వచ్చిన మీరు పరిష్కరించాలని మీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని వారు సూచించారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో త్రివేణి







ఖమ్మం, నేటి శుభోదయ ::: డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాఠశాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో రంగు కాగితాలతో నక్షత్రాలతో అలంకరించి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి పాఠశాలలో అన్ని రకాల పండుగలు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తద్వారా సోదర భావం పెరుగుతూ ఉంటుంది అని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భగవంతుని నమ్మట అన్నిటినీ సాధ్యం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి ఆటలు పాటలు నాటికల రూపంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ పండుగలు అంటే ఉత్సవాలు



కాదని అందులో ఉండే సారాన్ని తెలుసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## మహిళల ఆరోగ్య భద్రతపై విద్యార్థినీల అవగాహన




శామీర్ పేట, డిసెంబర్ 24: **(నేటి శుభోదయ):** మహిళల ఆరోగ్యంతోపాటు భద్రతపై హైదరాబాద్ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ ఫైనాన్షియల్ అనలిస్ట్స్ ఆఫ్ ఇండియా యూనివర్శిటీ (ఐసీఎఫ్ఎం) విద్యార్థినీల బృందం శామీర్పేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజ్-(ఐపీఈ) క్యాంపస్ ను బుధవారం సందర్శించారు. అవిద్యా సంస్థ అధ్యాపకురాలు మహిళల లైంగిక వేదింపుల చట్టం ( ప్రివెంటేషన్ ఆఫ్ సెక్స్ వల్ హరాస్మెట్-పోష్ చట్టం) సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ కిరణ్మతో విద్యార్థులు చర్చించారు. ఈసందర్భంగా ఆమె చట్టపరమైన రక్షణ రాజ్యాంగ ఆర్టికల్స్ 14, 15 అండ్ 21 అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చుతు క్రమం సెలవు, పరిశుభ్రత ఉత్పత్తులపై పన్నులు, రాయితీ అంశాలను విద్యార్థినీలకు వివరించారు ఈలంశాలపై (ఐసీఎఫ్ఎం) లా స్కూల్ విద్యార్థులు మహిళల ఆరోగ్యం, భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రొఫెసర్ కిరణమై వివరించిన విషయాలను పాడ్ కాట్ రికార్డు చేశారు. 24ఎస్ ఎమ్ పి టి 1 : శామీర్పేటలోని ఐపీఈలో విద్యార్థినీలకు వివరిస్తున్న ప్రొపెసర్ కిరణ్మై

## ఘనంగా (గట్టు) రాఘవేందర్, రజిని పెళ్లిరోజు వేడుకలు

**భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మానం**



తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మాజీ భూత్ అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్(గట్టు) రజిని వివాహ వార్షికోత్సవ వేడుకలు తన నివాసంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వెల్జాల్ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రత్యేకంగా తయారు చేయించిన కేకు, శాలువాతో దంపతులిద్దరిని ఘనంగా సన్మానించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో పేద ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన రాఘవేందర్, రజిని దంపతులకు ఆ భగవంతుడు ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదక్ అలీ, వెంకటయ్య, సుదర్శన్, శ్రీశైలం, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్‌ను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి

**- సామినేని ఉదయభాను**



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, డిసెంబర్ 24 (బేతురంగా - నేటి శుభోదయ): క్రైస్తవ సోదరులు, ప్రజలు క్రిస్టమస్ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆకాంక్షించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన క్రిస్టమస్ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ క్రిస్టమస్ పండుగ ప్రేమ, శాంతి, కరుణ, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ క్రిస్మస్ పండుగతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం, సమృద్ధి నిండాలని కోరుకుంటూ, ప్రతి ఇంటా ఆనందం వెల్లి విరియాలని కోరారు.

# ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

## మరొకరు గల్లంతు

ఖమ్మం, నేటి శుభోదయ క్రైమ్ ::: స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన విద్యార్థి ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందిన సంఘటన టూ టౌన్ పరిధిలోని వికలాంగుల కాలనీ ఎన్ఎస్పి కాలువ వద్ద చోటుచేసుకుంది. టూ టౌన్ పోలీస్ కథనం ప్రకారం ఎన్ఎస్పి క్యాంప్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎండి అబ్దుల్ సుహాన్ (16) వికలాంగుల కాలనీలో నివాసం ఉంటున్నాడు. బుధవారం తోటి స్నేహితులు యడ్ల శశాంక్, ఈశ్వర్ లు కలిసి బుధవారం కాలనీని ఆనుకొని ఉన్న ఎన్ఎస్పీ కాలువలో ఈతకు వెళ్లారు. ముగ్గురు కలిసి నీటిలో దిగగా అబ్దుల్ సుహాన్, శశాంక్ లు ప్రవాహంలో కొట్టుకొని పోయారు. తోటి స్నేహితులు గల్లంతవ్వడంతో ఈశ్వర్ ఒడ్డుకు చేరుకొని వారికోసం గాలించాడు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు కర్టనా స్థలానికి చేరుకొని పరిశీలించగా కొంత దూరంలో అబ్దుల్ సుహాన్ మృతదేహం లభించింది. శశాంక్ ఆచూకీ లభించకపోవడంతో గాలింపులు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుని తండ్రి వహీద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ సిఐ బాలకృష్ణ తెలిపారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం - ఎస్.ఐ నవీన్



వేలేరుపాడు : (నేటి శుభోదయ): వెలేరుపాడు మండలంలోని రామవరం గ్రామంలో బుధవారం వెలేరుపాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రమం హాస్పిటల్ వారిచే ఉచిత మెగా క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య





అతిథులుగా కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, కుక్కునూరు ఎస్.ఐ రాజారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వేలేరుపాడు ఎస్.ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాలలో పూర్తిస్థాయిలో వైద్యం అందక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా వారికి ఆరోగ్యం పట్ల కొంత అవగాహన తక్కువ ఉండటం వలన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల అనారోగ్య పాలు అవుతున్నారని, వారి కొరకు ఉచిత మెగా క్యాంపు శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్.ఐ క్రాంతి కుమార్ అన్నారు. ఏజెన్సీలో వైద్య మెగా క్యాంపు పెట్టాలని



జంగారెడ్డిగూడెం వాసవి క్లబ్ సహాయంతో ఏలూరు ఆశ్రమం హాస్పిటల్ వారిని కోరగా వెంటనే స్పందించి వారు వేలేరుపాడు మండలంలో రామవరం రావడం జరిగిందని తెలిపారు. అనంతరం హాస్పిటల్స్ సిబ్బంది మెగా క్యాంపుకు వచ్చిన రోగులకు అన్ని పరీక్షలు చేసి వారికి తగిన మందులు అందించడం జరిగిందని అన్నారు. అనంతరం మండలంలోని వర్తక సంఘదారులు ఎస్.ఐ నవీన్ కుమార్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలోని రాజకీయ నాయకులు మాట్లాడుతూ మెగా వైద్య శిబిరం గురించి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత మెగా క్యాంపును నిర్వహించిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. గతంలో 2010 సంవత్సరంలో పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య క్యాంపు నిర్వహించారని, మరల ఇప్పుడు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పరమేష్, రాంప్రసాద్, మురళి, ప్రసాద్, దుర్గాప్రసాద్, సురేష్, భవాని, సుబ్బలక్ష్మి, తదితరులు గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# తాండల్లో మౌలిక వసతుల సంకల్పమునకు కృషి కృషి

### గ్రామాలకు దీటుగా తాండల అభివృద్ధి
### నూతన సర్పంచులు గోవింద్ నాయక్,
### గబ్రు చౌహాన్,బాసు నాయక్,ఆనంద్ నాయక్,రవి నాయక్
### వైయం తాండలో ఫరూక్ నగర్,
### ఉమ్మడి కొత్తూరు మండల కాంగ్రెస్ నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 24: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని పాలు తాండలల్లో మౌలిక వసతుల సంకల్ప కృషి చేస్తామని ఎస్టీ సర్పంచులు గోవింద్ నాయక్,గబ్రు చౌహాన్,బాసు నాయక్,ఆనంద్ నాయక్,రవి నాయక్ స్పష్టం చేశారు.షాద్ నగర్ నియోజకవర్గంలో ఫరూక్ నగర్,ఉమ్మడి కొత్తూరు మండలంలో గెలిచిన కాంగ్రెస్ సర్పంచుల ఆత్మీయ సమ్మేళనాన్ని మండల పరిధిలోని వైఎం తాండలో సర్పంచ్ గోవింద్ నాయక్ నివాసంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ..తాండలను గ్రామాలకు దీటుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అంతేకాకుండా తాండల్లోని విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠశాలలకు వెళ్లేందుకు తమ వంతు సహాయాన్ని అందిస్తామన్నారు.దీంతోపాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నం చేయాలని తీర్మానించారు.తాండల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని చెప్పారు.ఆత్మీయ సమ్మేళనంలో వైయం తాండ సర్పంచ్ గోవింద్ నాయక్,చాకలిదానిగుట్ట తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్,సిద్ధాపూర్ సర్పంచ్ బాసు నాయక్, వెంకన్నగూడ సర్పంచ్ ఆనంద్ నాయక్,మేలగూడ సర్పంచ్ రవి నాయక్ వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. వీరిని గ్రామస్తులు పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు రవీందర్ నాయక్, శంకర్ నాయక్,వార్డ్ సభ్యులు శంకర్ నాయక్,తండావాసులు మూడవత్ రవీందర్ నాయక్, దీప్లా నాయక్,తులసిరామ్ నాయక్,నరేష్ నాయక్, హనుమంతు నాయక్,రాములు నాయక్,గోవింద్ నాయక్,రవి నాయక్,గోవింద్ నాయక్,వాల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వినియోగదారుల దినోత్సవం వేడుకలు

### - అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 24 నేటి శుభోదయ: బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం వేడుకలు అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరపబడినది.ఈ సంవత్సరం అంశం "డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన,సమర్థంగా కేసుల పరిష్కారం".ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులందరూ,వినియోగదారుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొని,మార్కెట్‌లోని ఏదైనా సేవలను వినియోగించుకోనేటప్పుడు వినియోగదారులు అనుసరించాల్సిన విలువైన మార్గదర్శకత్వాన్ని అందించారు.జాతీయ స్థాయిలో కన్స్యూమర్ హెల్ప్ లైన్/నేషనల్ కన్స్యూమర్ హెల్ప్లైన్ నెంబర్ 1915 లేదా 1800001915 ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చు అని తెలియజేసారు.ఈ సంవత్సరం ప్రధాన అంశానికి సంబంధించి అదనపు కలెక్టర్ తన విలువైన సందేశాన్ని ఇచ్చారు.కేసులు వేగవంతమైన పరిష్కారానికి,మాన్యువల్ ప్రక్రియను తగ్గించడానికి,మారుమూల,అణగారిన వర్గాలకు న్యాయం సులభంగా అందుబాటులోకి రావడానికి,పారదర్శకత,జవాబుదారీతనం కోసం డిజిటల్ న్యాయం అవసరమని అదనపు కలెక్టర్ అన్నారు.ఇంకా,కేసుల సమర్థవంతమైన,వేగవంతమైన పరిష్కారాన్ని సాధించడానికి డిజిటల్ న్యాయం ఒక శక్తివంతమైన సాధనమని తెలిపారు.దీని వల్ల తక్కువ ఖర్చుతో న్యాయం అందించబడుతుందని,పేపర్ లెస్ వ్యవస్థ ద్వారా పర్యావరణ అనుకూలమైనదిగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ యం.శ్రీకాంత్ రెడ్డి,ఆహార భద్రతా అధికారి జి.నవిత,జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి సుజాత్ అలీ,డ్రగ్ ఇన్స్పెక్టర్ వి.శ్రీకాంత్,వ్యవసాయ శాఖ అధికారులు,జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు మాయావర్ రాజేశ్వర్,ఇందూరు కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అనిల్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్,జిల్లా ఉపాధ్యక్షులు వర్మ,సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్,యాటకర్ల దేవేష్,గైని రత్నాకర్,పుప్పాల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ఘనంగా ఎం.సి.ఏ. స్వాగత వేడుకలు






ఖమ్మం, నేటి శుభోదయ ::: మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ మొదటి సంవత్సర విద్యార్థుల స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన వేడుకలలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఎం.సి.ఏ. విద్యార్థులు ఇంజనీరింగ్ కు దీటుగా ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని, ఐదు సంవత్సరాలలోనే విద్యను పూర్తిచేయడం ద్వారా జీవితంలో త్వరగా స్థిరపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆశించారు. విద్యార్థులు డిగ్రీ అర్హతతో విడుదలయ్యే పోటీ పరీక్షలు, ప్రభుత్వ ఉద్యోగాలను సైతం అందిపుచ్చుకోగలరని ఆశాభావం వ్యక్తం చేసారు. తమ కళాశాలలోని పి.జి. కోర్సులైన ఎం.బి.ఏ., ఎం.సి.ఏ., ఎం.టెక్. లను ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షిస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు.




బి.టెక్. కు అందించినట్లు కోడింగ్, ఆప్టిట్యూడ్ వంటి కోర్సులపై ప్రత్యేకంగా శిక్షణను ఇప్పించి అటు ప్రభుత్వ, ప్రైవేట్, సాఫ్ట్ వేర్ కంపెనీల ప్రవేశపరీక్షలకు సిద్ధం చేస్తునట్లు కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ కంపెనీలకు సైతం తమ విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు. బి.టెక్. తో పాటు రెండు సంవత్సరాలుగా తమ పి.జి. కోర్సులను అటానమస్ హోదాలో నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు, ఇంటర్న్ షిప్స్, వర్క్ షాప్స్ ను ప్రత్యేకంగా నిర్వహించుకునేందుకు అవకాశం కలిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. "ప్రతిబింబ్" పేరుతో నిర్వహించిన స్వాగత వేడుకలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలోని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, ఎం.సి.ఏ., విభాగ అధిపతి యస్. నాగమణి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అడుగులోనూ అభివృద్ధి నినాదమే..!

### రూ. 5 కోట్లతో నూతన రోడ్లు ప్రారంభం
### ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి



మాచర్ల మండలం: ఆర్ సి ఇన్చార్జి డిసెంబర్ 24 నేటి శుభోదయ: కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగులోనూ అభివృద్దే నినాదంగా ఉంటుందని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు



ఉద్ఘాటించారు . బుధవారం మండల పరిధిలో విజయపురిసౌత్ నందు రూ 5 కోట్లతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, బిటి రోడ్లను ఎంపీ లావు స్థానిక




ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవాలకు విచ్చేసిన ఎంపీ ఎమ్మెల్యేకూ స్థానిక బెస్త బస్తీ వాసులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ.. 7 దశాబ్దాల ప్రజల ఇబ్బందులకు కూటమి ప్రభుత్వం స్వస్తి పలికిందని వారి పేర్కొన్నారు. విజయపురిసౌత్ సామాజికంగా, పర్యటకంగా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం లో అవగాహన సదస్సు




నేటి శుభోదయ వికారాబాద్ 24 డిసెంబర్ : వికారాబాద్ జిల్లాలో డిసెంబర్ 24, 2025లిన లివినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, వినియోగ దారులివికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలోలి అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని



అడిషనల్ కలెక్టర్ (సివిల్ సప్లై) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వినియోగదారుల హక్కులపై మౌలిక అవగాహన కల్పిస్తూ, "డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన, సమర్థవంత మైన కేసుల పరిష్కారం" అనే కాన్సెప్ట్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన దృష్టి సారించినట్లు అధికారులు తెలియజేశారు. వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు సరైన రసీదు తీసుకోవడం తప్పనిసరి అని, రసీదు లేని పరిస్థితిలో వస్తువులో నాణ్యత లోపం వచ్చినప్పుడు చర్యలు తీసుకోవడం క్లిష్టమవుతుందని అన్నారు. అలాగే, నాణ్యత లోపం ఉన్న వస్తువులు, సేవలపై ఫిర్యాదులను లికన్స్యూమర్ ఫోరంలిలో వేసే హక్కు వినియోగదారుడికి ఉందని వివరించారు. ఈ ఫోరమ్‌లు వినియోగదారుల సమస్యలను న్యాయపరంగా పరిష్కరించేందుకు ఏర్పాటు చేయబడ్డవి. ఈ అవగాహన కార్యక్రమంలో డీ ఆర్ ఓ, డి సి ఎస్ ఓ. డి యం. డి సి ఓ. తో పాటు జిల్లా స్థాయి అధికారులు, రేషన్ డీలర్లు, గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు వినియోగదారుల హక్కులను రక్షించడంలో తమ బాధ్యతను గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తులో మరింత పారదర్శకత, న్యాయం ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర వినతిపత్రాల వెల్లువ



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, డిసెంబర్ 24(బేతురంగా - నేటి శుభోదయ): జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్ కి విచ్చేసిన ఎక్సైజ్ - మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు పాలు సమస్యల పై స్థానికులు వినతిపత్రాలు అందజేశారు పొల్యూషన్, ఇనాం భూములు రైతు సమస్యల పై ఏపీ మంత్రి కి మెమొరాండం



సమర్పించారు నూతనంగా నియమితులైన వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ని అభినందించారు అనంతరం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య . మాజీ మంత్రివర్యులు నెట్టెం రఘురాం జగ్గయ్యపేటలో ఇనాం భూములు పొల్యూషన్ రెవెన్యూ ఇతర సమస్యలపై మంత్రి కొల్లు రవీంద్రా తో చర్చించారు సమస్యల పై సానుకూలంగా స్పందించిన మంత్రి రవీంద్ర సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు

# వారాహి టూరిస్ట్ బోట్ ప్రారంభోత్సవానికి జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు



పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): గండిపోచమ్మ నుండి పేరంటాలపల్లి విహారయాత్ర చేసేందుకు నూతన టెక్నాలజీతో తయారుచేసిన వారాహి హైటెక్ బోటును ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, బుధవారం ఘనంగా ప్రారంభించారు . గోదావరి ఒంపులు, ప్రకృతి సొగసులు, పాపికొండలు అందాలు తిలకించేందుకు గోదావరి నదిపై ప్రయాణించే పేరంటపల్లి విహారయాత్ర ఎంతో ఆహ్లాదాన్ని ఆనందాన్ని ఇస్తుందని శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. అటువంటి అందమైన ప్రయాణం సురక్షితంగా టూరిస్టులకు అందించాలనే ఉద్దేశంతో నూతన టెక్నాలజీతో భద్రత ప్రయాణాలతో అత్యంత సుందరంగా వారాహి హైటెక్ బోటు తయారు చేయడం



జరిగిందని ఆమె అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రకృతి ప్రేమికులకు ఈ విహారయాత్ర ఎంతో ఆనందాన్ని ఆహ్లాదాన్ని అందిస్తుందని కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్, వారాహి హైటెక్ బోటు యజమానులు కాకుమళ్ళ మణికంఠ సతీష్,తోట శ్రీనివాస్, కామిరెడ్డి నాగేష్, చింతలపూడి బాబి, జనసేన నాయకులు ఏవి. వెంకటేశ్వరరావు, కాకి అయ్యప్ప, కరిబండి రాజు, బదిరెడ్డి రాంబాబు, టీడీపీ నాయకులు పోతరాజు, నరేష్ చౌదరి, కొవ్వాసు శ్రీనివాస్, తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# మేకగూడ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గానికి ఘనగా సన్మానం చేసిన

### సాయి శివాజీ యూత్ అధ్యక్షులు మరియు యూత్ కమిటీ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 24 : షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని మేకగూడ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గానికి సాయి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ఎన్నికైన నూతన సర్పంచ్ రమావత్ మారు రాజు నాయక్, ఉప సర్పంచ్ ఎడ్ల శ్రీశైలం మరియు పది మంది వార్డు సభ్యులను యూత్ సభ్యులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాయి శివాజీ యూత్ అధ్యక్షులు కుమ్మరి శ్రీశైలం, ఉపాధ్యక్షులు చిలకమర్రి సాయి ప్రకాష్ మాట్లాడుతూ.. గ్రామంలోని యువత సమస్యలను పరిష్కరించడంలోనూ, మౌలిక వసతుల కల్పనలోనూ నూతన పాలకవర్గం చొరవ చూపాలని కోరారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు యువత ఎల్లప్పుడూ సహకరిస్తుందని వారు పేర్కొన్నారు. సన్మానం అందుకున్న సర్పంచ్ మారు రాజు నాయక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు, సన్మానం చేసిన యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా వార్డు సభ్యులతో కలిసి మేకగూడ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి శివాజీ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బదిలీగా గా వెళ్తున్న

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్. శ్రీనివాస్ రెడ్డి గారికి ఘనంగా వీడుకొలు
### జిల్లా న్యాయవాదుల సంఘం వికారాబాద్ జిల్లా



నేటి శుభోదయ వికారాబాద్ 24 డిసెంబర్ : గత సంవత్సరం నర నుండి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా వికారాబాద్ జిల్లా కోర్ట్ లో సేవాలాందించి ఒక సంచలనం సృష్టించిన . డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డీ గారు బదిలీగా జ్యూడిషల్ అకాడమీ కీ బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కోర్టును మరియు న్యాయవాదులను ఎన్నడూ మర్చిపోలేనని అదేవిధంగా జిల్లా న్యాయవాదుల సహకారం చాలా అమోఘం అద్భుతంగా డిస్పోజల్ కి సహకరించినారు ఈ విధంగా వెళ్తే న్యాయవ్యవస్థ మూల సూత్రాలు పదిలంగా ఉంటాయని అంతేకాకుండా, సత్వరమే నూతనంగా శాంక్షన్ అయిన కోర్టు బిల్డింగుకు సంబంధించిన స్థల పరిశీలన విషయాన్ని కూడా పూర్తి చేసి వెళ్ళనున్నారు. జిల్లా న్యావాదుల సంఘం సంయుక్త కార్యదర్శి పి. ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ హాల్ లో వారికీ ఘనంగా సత్కరిస్తూ.. వీడుకోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్ర కిషోర్ గారు, సీనియర్ సివిల్ జడ్జి





వెంకటేశ్వర్లు గారు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వైష్ణవి గారు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వికారాబాద్, నరసింహ, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ తాండూర్ నరేందర్ గారు, సీనియర్ న్యాయవాదులు పరమానంద రావు గారు, కమల్ రెడ్డి గారు, చౌదరి యాదవ్ రెడ్డీ, గారు, లవకుమార్ గారు, గోపాల్ రెడ్డీ గారు, సంపూర్ణ ఆనంద్ గారు, అశోక్ కుమార్, జనార్దన్ రెడ్డీ,వసుంధర, సాయికుమార్, యాసీన్ కురేసి, పూజ, అనంతయ్య, పి సుధాకర్ రెడ్డీ గారు, జి పి శ్రీనివాస్ రావు, శుభప్రద్ గారు, . టి.వెంకటేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

# గోనె సోలోమొన్ రాజు కు ఏదేని కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

### - ప్రొటెస్టంట్ చర్చిల సీనియర్ పాస్టర్ల ప్రతినిధి బృందం



బుద్వేల్ , డిసెంబరు 24(నేటి శుభోదయ ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉన్న ప్రొటెస్టెంట్ చర్చిల సీనియర్ పాస్టర్ల ప్రతినిధి బృందం బుధ వారం ముఖ్యమంత్రి సలహా దారు వేం నరేందర్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగాకలిసారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మేము కష్టపడి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశామని తెలిపారు . అయితే నేటి వరకు తమకు గుర్తింపు రాలేదని ప్రతినిధి బృందం తెలిపింది. తమ బృందంలో ఒకరైన క్రైస్తవ నాయకులు గోనె సోలమన్ రాజ్‌కు ప్రభుత్వం నామినేట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలన్నారు. అలాగే తమ బృందంలో ఉన్న వారికి వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఇతర పదవులు ఇవ్వాలని కోరారు . గోనె సోలోమొన్ రాజు క్యారియర్ 1983లో ఎన్ ఎస్ యూ ఐ నగర ప్రధాన కార్యదర్శి గా ప్రారంభమై, ఆపై కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులను నిర్వహించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర 119 నియోజకవర్గ పాస్టర్ల ఫెలోషిప్‌లు, క్రైస్తవ సంస్థలు, వ్యక్తులు గోనె సోలమన్ రాజ్ పదవి కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేశారని వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తెలంగాణ రాష్ట్రంలో ప్రొటెస్టంట్ క్రైస్తవ నాయకత్వానికి సహకారం అందచేస్తానన్నారు. వచ్చే ఏడాది హైదరాబాద్‌లో ఒక లక్ష మందితో క్రైస్తవుల తో సమావేశాన్ని నిర్వహిస్తామని తెలియచేశారు. వేం నరేందర్ రెడ్డి ని కలిసిన వారిలో రెవరెండ్ డాక్టర్ ఎం. పురుషోత్తం, రెవరెండ్ బి. విన్సెంట్, రెవరెండ్ కె. డేనియల్, రెవరెండ్ పి. జయప్రకాష్, బ్రదర్ బెనోని రిచర్డ్, బ్రదర్ బి. ప్రేమ్‌సాగర్ తదితరులు ఉన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620